


# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 19-09-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 09 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఒక్కరోజులో రికార్డుస్థాయిలో 2.5 కోట్ల టీకా డోసులు

- పలు సంపన్న దేశాలు కూడా ఫీట్‌ను సాధించలేకపోయాయి
- వైద్యసిబ్బంది, ప్రజలకు ప్రధాని మోదీ అభినందనలు



దిల్లీ : ఒక్కరోజులో రికార్డు స్థాయిలో 2.5 కోట్ల టీకా డోసులు వేయడంపై ప్రధాని నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగమైన వైద్యసిబ్బంది, ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. పలు సంపన్న దేశాలు కూడా ఈ ఫీట్‌ను సాధించలేకపోయానని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో విమర్శలు చేస్తోన్న రాజకీయ పార్టీలకు చురకలు అంటించారు. శనివారం గోవాకు చెందిన వైద్య సిబ్బంది, టీకా లబ్ధిదారులతో ప్రధాని మాట్లాడారు. 'నేను శాస్త్రవేత్తను కాదు..వైద్యుడిని కాదు. కానీ టీకా వేయించుకున్న వారిలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని విన్నాను. నిన్న భారత్ రికార్డు స్థాయిలో టీకా డోసుల్ని పంపిణీ చేసిన తర్వాత ఒక రాజకీయ పార్టీకి జ్వరం రావడం నేను చూశాను. ఇందులో ఏదైనా లాజిక్ ఉందా..?' అంటూ టీకా కార్యక్రమంపై వస్తోన్న విమర్శలను మోదీ తిప్పికొట్టారు. అలాగే ఈ ఫీట్ సాధించే క్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు అందించిన సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు. 'నిన్నటి రికార్డులో భాగంగా.. ప్రతి గంటకు 15 లక్షల మందికి, నిమిషానికి 26 వేల మందికి, సెకనుకు 425 మందికి టీకాలు అందాయి. నిన్నటి రోజు నన్నెంతో ఉద్వేగానికి గురిచేసింది. మీ అందరి కృషితో అది నాకు ప్రత్యేకమైన రోజుగా మారింది' అని వెల్లడించారు. అలాగే గోవా వైద్య సిబ్బంది, లబ్ధిదారుల అభిప్రాయాలను ఆయన విన్నారు. ఈ టీకా కార్యక్రమం విజయంలో గోవా కీలక పాత్ర పోషించిందని ప్రధాని కొనియాడారు. మోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని నిన్న టీకా కార్యక్రమం జోరుగా సాగిన సంగతి తెలిసిందే. ఒక్కరోజే రికార్డు స్థాయిలో 2.5 కోట్ల డోసుల్ని పంపిణీ చేయగా.. మొత్తంగా 79 కోట్లకు పైగా డోసులు ప్రజలకు అందాయి. ఇదిలా ఉండగా.. గోవా జనాభా(అర్హులు)లో 100 శాతం మంది టీకా మొదటి డోసు వేయించుకున్నట్లు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

## డాన్సింగ్ విత్ డ్రీమ్స్ కవితా సంకలనాన్ని విడుదల చేసిన సీఎం జగన్



అమరావతి: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ రాసిన డాన్సింగ్ విత్ డ్రీమ్స్ కవితా సంకలనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని సీఎం తన నివాసంలో విడుదల చేశారు. ఆదిత్యనాథ్ దాస్ సాహిత్యాభిమానాన్ని ప్రత్యేకంగా సీఎం అభినందించారు. ఈ సందర్భంగా తన కవితా సంకలనంలోని ఒక పెయింటింగ్‌ను సీఎంకు చీఫ్ సెక్రటరీ బహుకరించారు.

ఈ కార్యక్రమంలో పుస్తక ప్రచురణకర్త రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మహిళలను గౌరవిస్తే మీకు 23 సీట్లు వచ్చేవి కావు

### హోంమంత్రి సుచరిత



అమరావతి: ఎంతో సీనియర్, ఎన్నో పదవులు చేసిన అయ్యన్నపాత్రుడు ఒక దళిత మహిళ గురించి మాట్లాడిన తీరు అందరూ చూశారని హోంమంత్రి మేకతోటి సుచరిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ కమిషనర్‌ను బట్టలు ఊడదీసి కొడతా అన్న వ్యక్తి ఇంతకంటే గొప్పగా మాట్లాడతాడని తాను అనుకోవడం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. అతడి వ్యాఖ్యలపై స్పందించకూడదనుకున్నా.. కానీ వాళ్లు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని తెలిపారు. దళిత జాతిలో పుట్టినందుకు తాను గర్వంగా భావిస్తున్నట్లు

తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపు ప్రశాంతం మైన వాతావరణంలో సజావుగా నిర్వహణ



విశాఖపట్నం : ఈ నెల 19న ఆధివారం ఎం .పి.టి.సి., జెడ్.పి.టి.సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతం మైన వాతావరణంలో సజావుగా నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాల్సిందిగా అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మద్యం దుకాణాలు, బార్ లు, టి.సి.ఎస్ షాపులు, క్లబ్స్, క్యాంటీన్స్, టూరిజం బార్ లు , ఎ.పి.ఎస్.బి.సి.ఎల్ డపాట్స్ మూసివేసి సంపూర్ణ డ్రైడె పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మద్యం అక్రమ రవాణా,మద్యం అమ్మకాలు జరగకుండా పూర్తి నిఘా ఏర్పాటు

తరువాయి 2లో..

## మల్టీ డిసిప్లేనరీ వర్సిటీలుగా మార్పు చెందాలి

- జ్ఞానాన్ని సంపదగా మార్పు చేయాలి-పేటెంట్‌లు సాధించడంలో శ్రద్ధ చూపాలి
- అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి

### ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య రాంగోపాల్ రావు



విశాఖపట్నం : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు మల్టీడిసిప్లేనరీ విశ్వవిద్యాలయాలుగా మార్పు చెందాల్సిన అవసరం ఉందని ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య రాంగోపాల రావు అన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న ఏపి ఉన్నత విద్య ప్రణాళిక బోర్డు రెండవ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆయన వర్చువల్ విధానంలో హాజరై ప్రసంగించారు. సదస్సుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ - విశాఖపట్నం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ (ఐఐపిఈ) సంయుక్తంగా ఆతిధ్యం ఇచ్చాయి. ఈ సందర్భంగా ఆచార్య రాంగోపాల్ మాట్లాడుతూ జ్ఞానాన్ని సంపదగా మలచుకునే ప్రయత్నం జరగాల్సి ఉందన్నారు. పేటెంట్‌లకు దరఖాస్తు చేయడం, అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేయడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జీడిపీలో 2-4 శాతం ఉన్నత విద్య రంగానికి కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంనుంచి



సమస్యలను అన్వేషించి వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం జరగాలన్నారు. సమాజంతో విశ్వవిద్యాలయాలను అనుసంధానం చేస్తూ పనిచేయడం ఎంతో అవసరమన్నారు. విశ్వవిద్యాలయాల ఆచార్యులే స్టార్టప్‌ను ఆరంభించే విధంగా నూతన విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాయితీకరణ సైతం ఎంతో ప్రధానంగా మారుతోందన్నారు. జిఇఆర్‌కు 2030 నాటికి రెంట్టింపు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని, దీనికి అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

అభ్యసనం ఆసక్తి దాయకంగా నిలవాలని, విద్యార్థికి అవసరమైన స్వేచ్ఛను అందిస్తూ దీనిని అందించాలని సూచించారు. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పెంపొందించు కుండే జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకుల్లో మెరుగ్గా నిలుస్తామన్నారు. స్వేచ్ఛ, పోటీతత్వం పరస్పరం ఆధారిత వ్యవస్థలుగా

తరువాయి 2లో..

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 1,174 కొవిడ్ కేసులు.. 9 మరణాలు

అమరావతి : గడిచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 55,525 పరీక్షలు నిర్వహించగా.. 1,174 కేసులు పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,34,458 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 9 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 14,061కి చేరింది. కరోనా బారి నుంచి నిన్న 1,309 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 14,653 యాక్టివ్ కేసులు ఉన్నాయి.




## సజావుగా ఓట్ల లెక్కింపు

### ఎన్నికల పరిశీలకులు ఎం. ఇంతియాజ్

### ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిశీలన



విశాఖపట్నం : జడ్పిటిసి ఎంపిటిసి ఓట్ల లెక్కింపు గా చేపట్టి విజయవంతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎలా పరిశీలకులు ఎం ఇంతియాజ్ ఆదేశించారు. శనివారం ఆయన సర్క్యూట్ హౌస్లో జిల్లా పరిషత్ కార్యనిర్వాహణాధికారి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి విశ్వేశ్వరరావు లతో

తరువాయి 2లో..

# సమస్యలు పరిష్కారంలో తండ్రికి తగ్గ కుమార్తె



మధురవాడ : 6వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మీ ప్రియాంక దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంలో ముందుంటారన్న విషయం బి 2 కాలనీ కి సంబంధించిన గెడ్డ సమస్యను శనివారం పరిష్కరించటంలో తండ్రికి తగ్గ కుమార్తెగా మరోమారు రుజువయింది. ఇటీవల ఆమె తన వార్డులో పర్యటన సందర్భంగా బాబా కాలేజి దరి గల బీ2 కోలనీ గెడ్డలో మురుగు నీరు నిలిచి పోవటం వలన ఆ కోలనీ వాసులు తమ బాధలు ఆమె దృష్టికి తెచ్చారు. తండ్రికి బాటలోనే నడుస్తూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు, సంబందిత అధికారులు బాబా కాలేజీ ప్రాంగణంలో ఆ గెడ్డ ప్రవాహానికి ఆటంకగా వున్న పైపులైను గుర్తించి శనివారం తొలగించి గెడ్డను పునరుద్ధరించారు, దీంతో కాలనీవాసుల తో పాటు స్థానికులు కార్పొరేటర్ పై ప్రశంసల జల్లు కురిపించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, పోతిన ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.

## కబ్జాలు ప్రోత్సహిస్తున్న ఎమార్వో సర్వేయర్‌లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- వైకాపా నేత భూపతిరాజు శ్రీనివాస్, బాలాజీ నగర్ లేఔట్ భాదితులు



గాజువాక: నియోజకవర్గంలో రోజు రోజుకి భూకబ్జాలు పెరిగిపోతున్నాయని దీనికి మూల కారణం గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, సర్వేయర్ అని, వైకాపా నేత భూపతి రాజు శ్రీనివాస్ రాజు, బాలాజీ నగర్ లే ఔట్ భాదితులు ఆరోపించారు. శనివారం గాజువాక లోని బి ఎస్ ర్ గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో భూపతిరాజు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రెండు రోజుల ముందు బాలాజీ నగర్ లేఔట్ లో రాత్రికి రాత్రి బంగారు రాజు అనే వ్యక్తి జేసీబీలతో ఎప్పటినుంచో పొజిషన్ లో ఉన్న భూముల్లో ప్రహరి గోడలు, రేకుల షెడ్ లో కూల్చివేసి రాత్రికి రాత్రి భూములు ఆక్రమించి భూ ఆక్రమణ దారులు తహసీల్దార్ అండ చూసికొని రెచ్చిపోతున్నారని ,డబ్బులు తీసుకొని భూ ఆక్రమణ దారులకు ఎన్ ఓ సి లు ఇస్తున్నారని, రెవెన్యూ రికార్డుల లో చిన్న చిన్న తప్పులు ఉంటే దానిని ఆసరాగా తీసుకుని తహసీల్దార్ భూకబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని బాలాజీ నగర్ బాధితులు విలేకరుల సమావేశంలో వాపోయారు.

ఈ భూకబ్జాలు విషయాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఎమ్మెల్యే భూకబ్జాలు చేస్తే ఏ పార్టీ వారయైన ఎవరని వదిలేదు లేదని ఎప్పటినుంచో సమస్యగా ఉన్న బాలాజీ నగర్ బాధితులకు న్యాయం చేస్తామని అన్నారని బాధితులు, భూపతిరాజు చెప్పారు.

ఈ విలేకరుల సమావేశంలో భూపతిరాజు, బాలాజీ నగర్ బాధితులు కోసరాజు అన్నపూర్ణ, పాతర్లగెడ్డ శ్రీనివాస్, గురుచరన్ సింగ్, షేక్ జలహుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ ఉండాలి

## ఆదాయపు పన్ను అధికారి పాలతేరు రాము

శ్రీకాకుళం : సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా గుర్తెరిగి సామాజిక స్పృహ కలిగిననాడే వాతావరణ కాలుష్యాన్ని నివారించగలమని ఆదాయపు పన్ను అధికారి పాలతేరు రాము అభిప్రాయపడ్డారు. స్వాత్రంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా ప్రతీ నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని, అందులో భాగంగా సెప్టెంబర్ మాసంలో ఆజాదీ కా అమ్రిత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. శనివారం స్థానిక ఆదాయపు పన్ను కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులైన డా. కె.సోమేశ్వరరావు, బ్రహ్మశ్రీ ఇప్పిలి శంకరశర్మ, యు.వి.రమణలతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, మట్టి కాలుష్యమైపోయిందని, ఇది మానవ మనుగడకు ప్రమాదకరంగా మారిందని అన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడమే ప్రధానమార్గమని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తెరిగిన నాడే వాతావరణ కాలుష్యాన్ని నివారించగలమని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరం లేనిచోట్ల ఫ్లాన్లు, ఏ.సిలు, వాహనాల వినియోగం జరుగు తుందని, వాటిని వీలైనంత వరకు తగ్గించు కోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. తొలుత ఆజాదీ కా అమ్రిత్ మహోత్సవం సందర్భంగా ప్రశాంతి వృద్ధాశ్రమం అధ్యక్షులు డా. కొంచాడ సోమేశ్వరరావు, శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఇప్పిలి శంకరశర్మ, శ్రీకాకుళం ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యు.వి.రమణలకు పుష్పగుచ్ఛం, దుశ్శాలువ, జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఐ.వి.రావు, జి.ప్రసాదరావు, కె.వి.కామేశ్వరరావు, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధం

: అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే ఉంటామని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత చూసి తట్టుకోలేకే చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నించారని ఆయన విమర్శించారు. ఇష్టానుసారం అప్పులు చేసి ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని మండిపడ్డారు. "గుంటూరు జిల్లాకు వెళ్తే ప్రజలు ఘన స్వాగతం పలికారు. రెండున్నరేళ్లలో ప్రజల్లో చాలా మార్పు వచ్చింది. ప్రజల్లో వచ్చిన మార్పు చూసి వైకాపా నేతలకు భయం పట్టుకుంది. వైకాపా బెదిరింపులకు మేం భయపడం. అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

## కాయర్ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకం

### కాయర్ మేనేజర్ వెంకట్రామన్

విశాఖపట్నం : ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాయర్ బోర్డు గృహ వినియోగార్థం తయారు చేసిన వివిధ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ అమ్మకాలను సోమవారం ప్రారంభిస్తున్నట్లు సంస్థ మేనేజర్ ఎస్ వెంకట్రామన్ తెలిపారు. సిరిపురం లో గల వి ఎం ఆర్ డి ఎ షాపింగ్ కాంప్లెక్స్ లో ఈ ప్రదర్శన 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరుగుతుందన్నారు. గృహాలలో వినియోగించే డోర్ మ్యాట్స్ పరుపులు దిండ్లు కుషన్లు కార్పెట్లు సేంద్రియ ఎరువు కొబ్బరిపీచుతో చేసిన వివిధ వస్తువులు ఈ ప్రదర్శనలో పది శాతం డిస్కౌంట్ తో లభిస్తాయని ఆయన వివరించారు. వివరములకు 8008066003 నెంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు.

## శిల్పారామంలో నేటి కార్యక్రమాలు

మధురవాడ : శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మీనాక్షి కూచిపూడి డాన్స్ అకాడమీ వారిచే ఆదివారం సాయంత్రం శాస్త్రీయ నృత్యం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరిపాలన అధికారి టి విశ్వనాథ్ ప్రకటనలో వెల్లడించారు. గణేష్ స్తుతి అలాగే శివతాండవం లాంటి ప్రముఖ అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్ లు సానిటైజార్ లు తప్పనిసరి అని తెలిపారు.

## మేయర్ కి వినతి పత్రం సమర్పించిన రెయ్యి వెంకట రమణ



విశాఖపట్నం : జీవీఎంసీ మేయర్ గొల గాని హరి వెంకట కుమారి కి 51వ వార్డు రెయ్యి వెంకట రమణ వార్డు సంస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డులో ప్రధాన సమస్యలపై శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా రెయ్యి వెంకటరమణ మాట్లడుతూ 51వ వార్డు లో ప్రధాన సమస్యలు.ముఖ్యంగా 60 అడుగుల రోడ్డు ఆక్రమణ మరియు కళింగనగర్ లో గత 20 సంవత్సరాల నుండి రోడ్డు సమస్య, మరియు గిరిప్రదక్షిణ రోడ్డు, అలాగే మాధవధార కు వెళ్లే వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో జీవీఎంసీ వార్డు కార్యలయం నిర్మాణం చేయాలని అలాగే ఏకలవ్య కాలనీ అనుకుని ఉన్న ఖాళీ స్థలంలో యు .పి.హెచ్ .సి ని ఏర్పాటు చేయలని అలాగే అంబేద్కర్ కాలనీ అనుకుని ఉన్న ఖాళీ స్థలం కళావేదిక మరియు సచివాలయం ఏర్పాటు కొరకు, అలాగే వుడా కాలనీ లోవాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలం ఎలిమెంటరీ స్కూల్ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని కోరినట్లు తెలిపారు.

## ఫారెస్ట్ చైర్మన్ ను కలిసిన గజ్జు వెంకటరెడ్డి



కంచరపాలెం : రాష్ట్ర పారెస్ట్ చైర్మన్ అరుణ్ కుమార్ విశాఖ కు వచ్చిన నేపథ్యంలో పారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ లు గజ్జు వెంకట రెడ్డి, పీతల వాసు శనివారం ఆయనను మర్యాద పుర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయనకు పుష్ప గుచ్ఛాలు ఆందజేసి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ఫ్రభుత్వం అప్పగించిన బాద్యతను సమర్ధవంతంగా నివహించాలని అరుణ్ కుమార్ సూచించారు . కార్యక్రమంలో ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## కోవిడ్ - 19 మూడవ దశను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలి

***కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యదర్శి రాజీవ్ గౌబ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదేశం***

శ్రీకాకుళం : కోవిడ్ - 19 మూడవ దశను ఎదుర్కొనుటకు అంతా సిద్ధంగా ఉండాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యదర్శి రాజీవ్ గౌబ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి కోవిడ్ - 19 వ్యాక్సినేషన్ పై కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యదర్శి రాజీవ్ గౌబ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ నిల్వలు చూసుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది, మెడిషన్, తదితర వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కార్యక్రమం పక్కాగా జరగాలని, రెండవ డోసు ఖచ్చితంగా వేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. డెంగ్యూ కేసు బలగలో నమోదు అయ్యిందని, కమీషనర్లు శానిటేషన్ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

జిల్లా నుండి వీడియో కాన్వరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులుతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రనాయక్, మున్సిపల్ కమిషనర్లు శ్రీకాకుళం ఓబులేసు, రాజాం ఆమదాలవలస, పలాస - కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్లు రమేష్, సుధాకర్, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## మహిళలను గౌరవిస్తే మీకు 23 సీట్లు వచ్చేవి కావు

చెప్పారు. ఒక దళిత మహిళగా ఏ జన్మలోనూ ఇలాంటి భాష మాట్లాడలేనని వివరించారు. గొప్పతనమనేది మన ప్రవర్తన బట్టి వస్తుంది.. అతడి సంస్కారం ఏమిటో అర్థం అవుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి ఇచ్చింది సీఎం జగన్.. తనను గెలిపించింది నియోజకవర్గ ప్రజలు అని పేర్కొన్నారు.

## సజావుగా ఓట్ల లెక్కింపు

సమావేశమై ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై చర్చించారు. ఆయన భీమునిపట్నం ఆనందపురం హాలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాట్లను పరిశీలించారు.

## ఓట్ల లెక్కింపు ప్రశాంతం మైన వాతావరణంలో సజావుగా నిర్వహణ

చేయాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ ప్రాంతంలో నైనా నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే చట్ట ప్రకారం సంబందిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ́లెక్టర్ స్పష్టం చేసారు.

# మల్టీ డిసిప్లేనరీ వర్సిటీలుగా మార్పు చెందాలి



నడవాలన్నారు. విద్యను అందిం చడం, జ్ఞానాన్ని వృద్ధి చేయడం, ఆవిష్కరణలు జరపడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వర్సిటీ క్యాంపస్‌లో రీసెర్చ్ పార్క్‌లు ఏర్పాటు, వైవిధ్యమైన శాస్త్రీయ విజ్ఞానం కలిగిన వ్యక్తులను ఆచార్యులుగా నియమించడం, పరిశ్రమ నిపుణులను ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్‌గా నియమించడం జరగాలన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని గ్లోబల్ సిటిజన్‌గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యను వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. పేదరికం విద్యకు అవరోధం కారాదని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఉన్నత విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, జవాబుదారీగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మనం అందించే నిజమైన ఆస్థిగా విద్య నిలుస్తుందన్నారు. సమాజంలోని అనేక సమస్యలకు విద్య పరిష్కారాన్ని చూపుతుందన్నారు. మాతృభాషను ప్రోత్రహిస్తామని, అదే సమయంలో ఆంగ్ల భాషను బోధిస్తామన్నారు. మౌళిక వసతుల కల్పనకు ఎంతఖర్చయినా భరించడానికి ఫ్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబద్ధత ప్రజలకు అర్థమయిందన్నారు. త్వరలో విశ్వవిద్యాలయాల ఉపకులపతుల ప్రగతిని సైతం సమీక్షించడం జరుగుతుందన్నారు. విద్యలో నాణ్యతను నిలుపుకోవడం ఒక నిరంతర ప్రక్రియగా నిలవాలని సూచించారు. విద్యార్థులు సాధించే ప్రగతే విశ్వవిద్యాలయానికి కొలమానంగా మారుతుందనే విషయం గుర్తించాలన్నారు.

రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంతి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలకు ప్రోత్సాహం కల్పిస్తూ యువతను ప్రోత్సహించాలని కోరారు. క్రీడల్లో రాణించే వారికి హాజరు మినహాయిపు కల్పించడం, ప్రత్యేకంగా అదనపు మార్కులు ఇచ్చే విధానాలను అమలు జరపాలని సూచించారు. క్రీడలకు ముఖ్యమంత్రి అధిక ప్రోత్సాహం కల్పిస్తూ వై.ఎస్.ఆర్ క్రీడా ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో రూ 6.5కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలను అందించామన్నారు. విద్యను సామాన్యులకు చేరువ చేస్తున్న వ్యక్తిగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిలచిపోతారన్నారు.

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యను బలోపేతం చేయడంలో భాగంగా చేపడుతున్న విభిన్న కార్యక్రమాలను వివరించారు. ఏపి స్టేట్ రీసెర్చ్ బోర్డు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించడం, నాణ్యమైన విద్యను అందించడంలో సాంకేతికతను లాభదాయకంగా నిలుపుకోవడం, 13 వేల గ్రామాలలో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు, ఉపాధిని కల్పించే ఆంగ్ల మాధ్యమం డిగ్రీ స్థాయిలో అందించడం, స్పోకెన్ ఇంగ్లీషు ట్యుటోరియల్స్ నిర్వహణ, ఇ - కంటెంట్ అభివృద్ధి చేడయం, నైపుణ్య శిక్షణ ,బ్లెండెడ్ లెర్నింగ్‌ను సమర్ధవంతంగా అమలు జరపడం వంటి నిర్ణయాలు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. ఉన్నత విద్య ప్లానింగ్ బోర్డ్ తొలి సమావేశం తిరుపతితో నిర్వహించామని, రెండవ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయాలను ఐదు క్లష్టర్స్‌గా విభజించి స్థానిక పరిశ్రమలు, అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంపై విశ్వవిద్యాలయాలు పరస్పర సమన్వయం, సహకారంతో పనిచేస్తాయన్నారు.

కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ డాక్టర్ పోల భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు ఏకీకృత విద్య అకడమిక్ కాలెండర్, కరికులం, బోధన-అభ్యసన విధానం, పరీక్షల విధానం కలిగి ఉండాలని సూచించారు.విశ్వవిద్యాలయాలు సమాజంలో భాగమని, సమాజ లక్ష్యాలను, ఆకాంక్షలను నెరవేర్చు దిశగా పనిచేయాలని సూచించారు. ఉన్నత విద్యా మండలి నూతనంగా అభివృద్ధి చేసిన లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఎల్ఎంఎస్)ను మంత్రులు ఆదిమూలపు సురేష్, ముత్తంశెట్టి శ్రీనివాస రావులు సంయుక్తంగా ప్రారంభించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌కు యువతను సిద్దం చేసే విధంగా నేటి విద్యా విధానం సాగాలన్నారు. ఉన్నత విద్య విధానం నూతన మార్పులను స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఉపాధి పొందే దిశగా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా నిలపడం తక్షణ అవసరమన్నారు. ఏయూలో ఇంజనీరింగ్ సీట్లు పెంపు, ఏయూసిబ్ ఏర్పాటు, ఏయూ ట్రాన్స్ డిసిప్లీనరీ రీసెర్చ్ హబ్, ఇంక్యుబేషన్ కేంద్రాల ఏర్పాటు చేసిన నైపుణ్యాలు, సృజనాత్మకతలను యువతలో పెంపొందించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

ఐఐఎం విశాఖ సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో దేశ సగటు 27 శాతంగా ఉంటే రాష్ట్రంలో 35.28 శాతంగా ఉందని, ఇది మంచి పరిణామమన్నారు. ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ విద్యలో ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ భాగం కావాలని సూచించారు.

కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌లు ఆచార్య కె.రామ మోహన రావు, ఆచార్య టి.లక్ష్మమ్మ, కార్యదర్శి ఆచార్య బి.సుధీర్ ప్రేమ్ కుమార్, ఏయూ డీన్‌లు ఆచార్య కె.రమాసుధ, ఆచార్య టి.షారోన్ రాజు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొన్నారు. అనంతరం క్లష్టర్‌ల వారీగా విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశం నిర్వహించారు. అనంతరం అతిధులను ఆతిధ్య విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సత్కరించారు.

## ఓట్ల లెక్కింపు సిబ్బంది, ఏజెంట్లు 7 గంటలకే చేరుకోవాలి

*జిల్లా జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులకు సూచన*

శ్రీకాకుళం : ఓట్ల లెక్కింపు సిబ్బంది, ఏజెంట్లు లెక్కింపు కేంద్రాలకు ఉదయం 7 గంటలకే చేరుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ బాలుర కళాశాలలో ఎంపిటిసి / జడ్పిటిసి ఓట్ల లెక్కింపు సిబ్బంది శిక్షణా కార్యక్రమాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కౌంటింగ్ టేబుళ్లను పరిశీలించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో శానిటేషన్, తాగునీరు, విద్యుత్, తదితర ఏర్పాట్లు చూసుకోవాలని ఆదేశించారు. ప్రతీ లెక్కింపు కేంద్రంలో వెబ్ కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు రాజారావు, శాంతి శ్రీ, ఎంపిడిఓ వెంకటరామన్, తహసీల్దార్లు జి. వెంకటరావు, రామారావు, శిక్షణా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు సిద్ధం



అరకులోయ : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్ల లెక్కింపునకు జిల్లా మండలాల అధికారులు సిద్ధం చేస్తున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. మరోసారి శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు అరకు లోయ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని శనివారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెక్కింపు పూర్తి పారదర్శకతతో పంచాలని ఎటువంటి అవమానాలకు ఆవ్వ రాదని స్పష్టం చేశారు. ఏజెంట్లు లెక్కింపు సమయంలో ఓట్లను స్పష్టంగా సూచించాలని ఆదేశించారు.

## ఉస్మానియా యూనివర్శిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిగిన శివప్రసాద్



మిఠాయి తినిపిస్తున్న దృశ్యం

కొయ్యూరు : ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమితులైన తొలి ఆదివాసీ మహిళ అయిన డాక్టర్ గుమ్మడి అనురాధను అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త, నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా మొట్టమొదటి సారిగా మహిళ నియామకం అవడం, అందులోను ఆదివాసీ మహిళ నియామకం అవ్వడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.

ఆమె ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో కళాశాలలో మంచి సంస్కరణలు తీసుకురావాలని కోరారు.

# వృద్ధులకు చీరలు పంపిణీ



భీమునిపట్నం : భారతీయ జనతా పార్టీ భీమిలి నియోజకవర్గం తగరపువలస లో గృహ సంపర్క్ లో భాగంగా రెడ్డి సంతపేట లో ఉపాధ్యక్షులు గుజ్జు గుణాదేవి సహకారం తో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారని. జివియంసి రెండవ వార్డ్ బి జే పి అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి అన్నారు.

ఈ కార్యక్రమం లో మండల సంపర్క్ ప్రముఖ్, జిల్లా మత్సకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

### మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు

మాకవరపాలెం : మాకవరపాలెంలో ఆదివారం ఎంపిటిసి జెడ్పిటిసి ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అలాగే తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ఊరేగింపులకు అనుమతి లేదన్నారు. రాజకీయ పార్టీల నేతలు శాంతి భద్రతల విషయంలో తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఎస్సై రామకృష్ణారావు

## శ్రీ లక్ష్మీ వినాయకునికి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం : జాతీయ రహదారి ఆంధ్ర జ్యోతి కార్యాలయం పక్కన శ్రీశ్రీశ్రీ లక్ష్మివినాయక ఆలయ సన్నిధానంలో ఆలయ అర్చకులు శ్రీ బాలానంద శివాచార్య స్వామి వారి సారథ్యంలో శైవాగమ సాంప్రదాయంలో శ్రీ లక్ష్మీ వినాయక నవరాత్రి మహోత్సవముల సందర్భంగా సిద్ధి బుద్ధి సమేత శ్రీ లక్ష్మి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగళధ్వని వేదమంత్ర పఠనంతో విశేష అర్చనలు షోడశోపచార హారతులు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో...

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ శ్రీగురుపాద సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## శక్తి గణపతిగా శ్రీ చింతామణి గణపతి

విశాఖపట్నం : సుబ్బలక్ష్మి నగర్లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చింతామణి గణపతి దేవాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి శనివారం స్వామి వారు శక్తి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ అధ్యక్షులు సి వి ఎస్ ఎల్ రాజు నేతృత్వంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఆలయ అర్చకులు ఐ ప్రసాద్ శర్మ శైవాగమ సాంప్రదాయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు శక్తి గణపతి స్వామివారికి చేసిన అలంకారం ప్రత్యేకతను సంతరించుకుంది ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతీ శ్రీనివాసరావు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు అవంతి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు వేద మంత్రాల నడుమ ఘన స్వాగతం పలికగా స్వామివారి దర్శనానంతరం కప్ప స్తంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు దేవస్థానం అధికారులు మంత్రికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట 98 వ వార్డు వైసీపీ నాయకులు ఎర్ర వరంబాబు, లంక సత్తిబాబు, కొలుసు ఈశ్వరరావు, సిరిపురపు కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అప్పన్న సేవలో వైసీపీ ఎమ్మెల్యే లు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని వైసీపీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్ మరియు నెల్లిమర్ల ఎమ్మెల్యే అప్పలనాయుడు, బడ్డుకొండ శనివారం దర్శించుకున్నారు. అంతరాలయం లో పూజలు అనంతరం వీరికి వేధ ఆశీర్వచనం స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కౌంటింగ్ నేపథ్యంలో గట్టి బందోబస్తు

### గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు



గొలుగొండ : ప్రాదేశిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని గొలుగొండ ఎస్సై ధనుంజయ నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 20వ తేదీ ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో నలుగురు కన్నా ఎక్కువ వ్యక్తులు గుమిగూడి వున్న యెడలచట్టరీత్యా నేరమన్నారు. ఈ కారణంగా కౌంటింగ్ కేంద్రంతో పాటు గ్రామంలో ప్రజలు సమూహంగా ఉండరాదని హితవు పలికారు.

# కౌంటింగ్ కు సర్వం సిద్ధం



దేవరాపల్లి : మండల కేంద్రం దేవరా పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరగనున్న ఎం పి టి సి, జెడ్ పి టి సి ఓట్లు లెక్కింపు కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్లు మండల ప్రత్యేక అధికారి జి. మహాలక్ష్మి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల నియమావళి ప్రకారం ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 17 ఎంపిటిసి స్థానాలకు, ఒక జెడ్పిటిసి స్థానానికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అవుతుంది అన్నారు. స్థానిక హై స్కూల్ లో మూడు గదుల్లో కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు.

## ఈనెల 25న ఎస్‌ఎస్‌ఎంఎల్‌సిఆధ్వర్యంలో పాటల పోటీలు

భీమునిపట్నం : కీర్తిశేషులు ఎస్ పి బాల సుబ్రహ్మణ్యం ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈనెల 25న ఉదయం10 గంటలకు జీవీఎంసీ రెండవ వార్డ్ చిల్ల పేట లో ఎస్ ఎస్ ఎం ఎల్ సి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అడిదం సన్యాసిరాజు , సరగడ శివ ఆంజనేయ రెడ్డి,చిల్ల సూరిబాబు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు రెండు పాటలను ఎంచుకొని ని ట్రేక్ సిస్టం లో పాడవలసి ఉంటుందని చెప్పారు. విజేతలకు ఆ రోజు సాయంత్రం చిల్లపేటలో జరిగే బహిరంగ సభలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. పోటీలో పాల్గొనదలచిన వారు ఈనెల 23 లోపు పేరును నమోదు చేసుకోవాలనీ మొదట 20మందికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. పాటల పోటీల్లో పాల్గొనే వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. 99899 63228, 9676744085,9652407287.

# వినాయకుని లడ్డు వేలంపాట 11400

### సర్పంచ్ కల్పనా రాజశేఖర్ చేతులు మీదుగా డెక్క శ్రీనుకు అందజేత



పరవాడ : పరవాడ మండలము పి.బోనంగి గ్రామంలో బాల గణపతి యూత్ అద్వర్యంలో వినాయకుని ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డు వేళంపాట నిర్వహించగా మాజీ ఎంపిటిసి సభ్యులు డెక్కశ్రీనువాసురావు 11400 రూపాయాలుకు లడ్డును దక్కించుకున్నారు. ఈ లడ్డును పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ హజరై అయన చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గొంతిన రాము,యూత్ లీడర్ బి.రమేష్ మరియు బాలగణపతి యూత్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## స్వయంభు విఘ్నేశ్వరునికి సువర్ణ కర్ణ పత్రాలు సమర్పణ



దేవాదాయ శాఖ వారికి సువర్ణ కర్ణ పత్రాలు అందజేస్తున్న జోగా భాస్కరరావు కుటుంబ సభ్యులు

చోడవరం : పట్టణంలోని మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారికి జోగా భాస్కర్ రావు కుటుంబ సభ్యులు సువర్ణ కర్ణ పత్రాలు శనివారం సమర్పించారు. నాలుగు తులాలు బంగారంతో వీటిని చేయించగా, రెండు లక్షలకు పైగా వీటి విలువ ఉంటుందని వారు తెలిపారు. వీటిని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు, ఆలయ గౌరవ అధ్యక్షులు పప్పల జయదేవ్, దేవాదాయ శాఖ ఈవో సత్య నారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తదితరుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంత కౌంటింగ్‌కు అందరూ సహకరించాలి



మాట్లాడుతున్న సిఐ స్వామినాయుడు

కొయ్యూరు : ఈ నెల 19న మండల కేంద్రంలో జరగనున్న స్థానిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఆర్వో చంద్రశేఖరర్, కొయ్యూరు సిఐ స్వామినాయుడు, తహశీల్దార్ తిరుమలరావు కోరారు.

100 మంది సిబ్బందితో నిర్వహించనున్న కౌంటింగ్ కేంద్రంలోనికి ఇతరులకు ప్రవేశం లేదన్నారు. ఉదయం 8 గంటలకు ప్రక్రియ ప్రారంభమమౌతుందని, కేంద్రానికి కిలో మీటరు వరకు 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు.

ఊరేగింపులకు, బాణాసంచాలకు అనుమతి లేదన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కొయ్యూరు, మంప ఎస్సైలు నాగేంద్ర, లోకేష్ పాల్గొన్నారు.

### విజయవంతంగా రోబోటిక్ శస్త్రచికిత్సలు

విశాఖపట్నం : ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో ఆసుపత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ షమీ తెలిపారు. శవిలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుభవం కలిగిన వైద్య బృందం కిడ్నీ, గుండె, గర్భసంచిలో ఏర్పడిన కణితులను ఎలాంటి కోత, నొప్పి లేకుండా శస్త్రచికిత్సలు చేసి తొలగిస్తున్నారన్నారు.

# నేడే పరిషత్ కౌంటింగ్



భీమునిపట్నం : జీ వీ ఎం సి భీమిలి జోన్ రెండవ వార్డ్ గొల్లలపాలెం లో ఉన్న ఎ ఎం జీ స్కూల్ లో జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ ఆదివారం ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఐదు వరకు నిర్వహిస్తారని భీమిలి తహసీల్దార్ కె.ఈశ్వరరావు తెలియజేశారు. రేపు కౌంటింగ్ కారణంగా ఉదయం ఆరు నుండి సాయత్రం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు ఒకే చోట గుమిగూడడం లాంటివి చేయకూడదని ఆయన చెప్పారు. అదే విధంగా గెలిచిన అభ్యర్థులు ఎటువంటి ఊరేగింపులు చేయడానికి వీలు లేదని తహసీల్దార్ తెలియజేసారు. ఎన్నికల లెక్కింపు రాష్ట్ర పరిశీలకుడు ఇంతియాజ్ భీమిలి ఎన్నికల లెక్కింపు కేంద్రానికి వచ్చి పనులను పర్యవేక్షించారు.

# విజయభాను

## సంపాదకీయం

### పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# 6వవార్డులో 6 కోట్లతో 3 థీమ్ పార్కుల అభివృద్ధి



మధురవాడ : మహా విశాఖ జోన్ 2 పరిధిలో గల 6వ వార్డ్ లో 3 థీమ్ పార్కులకు జీవీఎంసీ కౌన్సిల్లో ఆమోదం తెలిపినట్టు వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ వైఎస్సార్సీపీ చీఫ్ విఫ్ డా. ముత్తంశెట్టి లక్ష్మి ప్రియాంక తెలిపారు. శనివారం జీవీఎంసీ కౌన్సిల్ జరిగిన సమావేశంలో ప్రియాంక చేసిన ప్రతిపాదనలు కౌన్సిల్ ఆమోదించింది, 1.96 కోట్లుతో డిఅర్కే లే అవుట్ లో (ఉజ్వల హాస్పిటల్ వద్ద) బట్టర్ ఫ్లై థీమ్ పార్క్, అలాగే 2కోట్లు తో సాయి ప్రియ గార్డెన్ వద్ద స్పోర్ట్స్ థీమ్ పార్క్, మరియు హ్చ పి సి ఎల్ లే అవుట్ లో 1.94 కోట్లుతో యోగ అండ్ మెడిటేషన్ థీమ్ పార్క్ నిర్మాణం చేపట్టేందుకు పెట్టిన ప్రతిపాదనలు కౌన్సిల్ లో ఆమోదం లభించిందని తెలిపారు.

జీవీఎంసీ పరిధిలో 98 వార్డులకు గాను మొత్తంగా కి 10 థీమ్ పార్క్ లకు ఆమోదం లభిస్తే, అందులో 6వ వార్డ్ లోనే 3 థీమ్ పార్క్ లు లభించాయని హర్షం వ్యక్తం చేశారు.

రానున్న రోజుల్లో మరింత అధివృద్ధికి ప్రతిపాదనలు పెట్టనున్నమని తెలిపారు.

# ఎగుమతుల వృద్ధే లక్ష్యంగా విజయవాడలో వాణిజ్య ఉత్సవ్

**- 53 లక్షలు దాటిని దిశయాప్ డౌన్ లోడ్లు**

**- 1,24 లక్షల మంది గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు మరో 20 వేల మందివరకు డికెటి పట్టాలు**

**- డ్రోన్ల ఉత్పత్తి, పరిశోధనల కోసం రూ.120 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం అభినందనీయం**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం : రాష్ట్ర వాణిజ్య ఎగుమతులు పెంచడంపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందని ఈ మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో బాగంగా కేంద్ర వాణిజ్య శాఖతో కలిసి విజయవాడలో ఈ నెల 21,22 తేదీలలో పెద్ద ఎత్తున జాతీయ వాణిజ్య సదస్సు నిర్వహించనున్నట్లు రాజ్యసభ సబ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రం నుండి ఎగుమతుల వృద్ది లక్ష్యంగా నిర్వహించనున్న ఈ సదస్సుకు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 24 నుండి 26 తేదీ వరకు జిల్లాల్లోనూ వాణిజ్య సదస్సులు నిర్వహించనున్నారని పేర్కొన్నారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన దిశయాప్ అంచనాలను మించి సత్ఫలితాల్నిస్తుంది. దిశయాప్ డౌన్ లోడ్ చేసుకున్న వారి సంఖ్య 53 లక్షల దాటిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఆపద సమయాల్లో మహిళలు దిశయాప్ లో ఎస్ ఒ ఎస్ బటన్ నొక్కితే చాలు సమీపంలోన్న పోలీసులు క్షణాల్లోఅక్కడికి చేరుకొని రక్షిస్తారన్న విశ్వాసం మహిళలలో గణనీయంగా పెరిగిందని, ఈమేరకు జరిగిన పలు సంఘటనలు రుజువు చేసాయని అన్నారు. ఈ యాప్ పై విశ్వాసం పెరిగి దీనిని మహిళలు ఒక రక్షణ కవచంగా భావిస్తున్నారని అన్నారు. ప్రతి మహిళా ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో గిరిజనులు అభ్యున్నతికి గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆద్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. 1.24 లక్షల మంది గిరిజనులకు 2.28 లక్షలు ఎకరాలకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, 19919 మంది గిరిజనులకు 31155 ఎకరాలకు డికేటి పట్టాలు అందజేసారని పేర్కొన్నారు. ఈ భూముల్లో బోర్లు వేసి పంటల సాగకు పభుత్వం కార్యాచరణ సిద్దం చేస్తుందని, నవరత్నాలతో గిరిజనుల జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారని పేర్కొన్నారు.

వ్యవసాయంలో డ్రోన్ల వివియోగం ద్వారా పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గించే అవకాశం ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రబుత్వం వాటి ప్రాధాన్యతను గుర్తించిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. డ్రోన్ల ఉత్పత్తి, పరిశోధనల కోసం 120 కోట్ల రూపాయలు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని విజయసాయి పేర్కొన్నారు.

11వ తరగతి పరీక్షలు ప్రత్యక్ష పద్దతిలో నిర్వహించాలన్న కేరళ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్ధించడం హర్షణీయమని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్ ను న్యాయస్థానం తిరస్కరించిందని విద్యార్ధులు భవిష్యత్ దృష్ట్యా పరీక్షలు నిర్వహించడమే సరైన నిర్ణయమని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

## కవి సమయం

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : ద్వాదశి ఉ.7.00; త్రయోదశి రా.తె.5.41; ధనిష్ట రా.తె.4.12; వ.ఉ.8.33ల 10.06.

**ఆదివారం 19-09-2021**

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహా యం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల



## సంకీర్తన

# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోద్దై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలను కుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామి వారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణు చిత్తుడు బాధపడుతుంటే.. రంగ నాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటు న్నాయి. వివాహా నంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ది చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

# నేడు కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## పాడేరు నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ రోణంకి





పాడేరు : నేడు ఉదయం 8గం .నుండి 11మండలాల కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాడేరు నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ రోణంకి తెలిపారు. శనివారం ముంచింగ్ పుట్, పెదబయలు, హుకుంపేట,డుంబ్రిగుడ ,అరకు కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8గం.నుండి మొదలవుతుందని, కౌంటింగ్ కేంద్రాలకు ఏజంట్లు రేపు ఉదయం 6:30 గం. రావాలని 7:45 ని. దాటిన తరువాత వచ్చిన వారిని అనుమతించరని పీఓ స్పష్టం చేశారు. 11మండలాలలో 172 ఎమ్పిటిసి సెగ్మెంట్లలో 21కౌంటింగ్ హాల్స్ లో 159 ఎమ్పిటీసీ కౌంటింగ్ టేబుల్స్, 162 జెట్పిటీసీ కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేశామని పీఓ తెలిపారు. పెదబయలు మండలం జామిగుడ,ఇంజరి ఎమ్పిటీసీ స్థానాలు ఏకగ్రీవం అయ్యేయని ముంచింగ్ పుట్ మండలం బాబుసాల ఎమ్పిటీసి ఏకగ్రీవం అయ్యాయిని పీఓ స్పష్టం చేశారు. రేపు కౌంటింగ్ కేంద్రాలవద్ద 144సెక్షన్ విధించి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పీఓ తెలిపారు. పాడేరు మండలం 17 ఎమ్పిటీసి స్థానాలకు 1జెడ్పీటీసీ స్థానాలకు 34 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు పీఓ తెలిపారు. పాడేరు మండలం కౌంటింగ్ సంబంధించి పాడేరు తలార్సింగ్ సిఎహెచ్ స్కూలు లో ఏర్పాటు చేసినట్లు పీఓ తెలిపారు. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయకుమార్, ఎఆర్ఓలుగా తాహశీల్దార్ ప్రకాశరావు, ఎమ్పిడిఓ కెవి నరసింహారావు,మండల ప్రత్యేక అధికారి గా ఎమ్ నూకరాజు ఎస్డిసీ నియమించినట్లు పీఓ తెలిపారు. ప్రతీ 2గం. కు కౌంటింగ్ ఫలితాలు తెలుపుతామని పీఓ తెలిపారు. శనివారం ఉదయం తలారిసింగ్ సిహెచ్ స్కూలు లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# మాంసం విక్రయాలతో కుక్కల బెడద



భీమునిపట్నం: భీమిలి మెయిన్ రోడ్ మీద మాంసం విక్రయాల వల్ల కుక్కల బెడద ఎక్కువ అయిందని ఇది వరలో లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్ లోపల అమ్మే వారు మార్కెట్ లో ఉన్న షేడ్ లు పాడై పోవడం తో రోడ్ మీద షాప్ లు అద్దె కి తీసుకొని వాటి అమ్ముతున్నారు. మాంసం దుకాణాలు ఎక్కువ అవడంతో పగలు రాత్రి వేల అని తేడా లేకుండా కుక్కలు బెడద ఎక్కువ గా ఉన్నాది. ఆదివారం పూట మెయిన్ రోడ్ మీద వెళ్లాలంటే ఇబ్బంది అవుతోందని ఈ షాప్ లలో మాంసం కొనడానికి వచ్చిన వారు వాళ్ళకి నచ్చిన విధంగా ద్విచక్ర వాహనాలు పార్క్ చేయడం తో ట్రాఫిక్ సమస్య వస్తోంది .అలాగే మెయిన్ రోడ్ లోనే జీవిఎంసి స్థలాలు ఆక్రమణలు గురి అవుతున్నా అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు. అలాగే ఇక్కడ పాత బస్ స్టాండ్ వద్ద పూర్వ కాలం లో నిర్మించిన అంబటి సత్రం లో వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారులకు లక్ష్మి నరసింహ స్వామి దేవా లయం కి వచ్చినా వారికి ఉదారంగా వసతి తో కూడిన బోజనాలు పెట్టే వారు. శిధిలమైన సత్రం ను గత ప్రభుత్వ హయాంలో బాగు చేయించి దానిలో ఈ సేవ కేంద్రం ను ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈసేవ కేంద్రాలును ప్రభుత్వము ఎత్తి వేయడం తో దానిని మూసి వేశారు. ఇప్పుడు దానిని పట్టించుకునే నాథుడే లేడు ఇక్కడే పూర్వ కాలం లో నిర్మించిన ఊట బావి ఉండేది దానిలో మంచి నీరు పుష్కలంగా ఉండేది దానిని ఎవ్వరూ బాగు చేయకపోవడం తో దాని పై మూత లేక చుట్టూ పిచ్చి మొక్కలు ఉండండంతో అది శిధిలావస్థలో ఉన్నది. దీని చుట్టూ మొక్కలు బలిసి పోవడం తో వాటి కోసం వెళ్లిన ఆవులు కుక్కలు పడి పోతున్నాయి దాని కోసం అధికారులకు పిర్యాదు చేసినా పట్టంచు కోవడం లేదు.

అలాగే భీమిలి లో సుమారు ఏబై వరకు నూతులు ఉన్నాయి వాటిని మళ్లీ ఆదునీకరిస్తే భీమిలి నీటి సమస్యను కొంత వరకు తగ్గించ వచ్చునని ప్రజలు అనుకుంటున్నారు.

# జిఓ నెంబర్ 3 ని రాష్ట్రపతి ఉత్తర్వుల ఉత్తర్వుల ద్వారా చట్టబద్ధత కల్పించాలి

**- వామపక్ష తీవ్రవాదంపై ఈనెల 26న జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించాలి**

**- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ విశాఖ జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్**



పాడేరు : వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఈ నెల 26న కేంద్ర హెూంశాఖ నిర్వహించనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో జీవో నెంబర్ 3 రద్దు వలన ఉభయ తెలుగు రాష్ట్రాల ఆదివాసీలకు జరిగే నష్టం గురించి చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎపిఎజెఎసి) డిమాండ్ చేస్తుంది. జీవో రద్దుతో ఉద్యోగ భద్రతను కోల్పోయిన ఆదివాసి నిరుద్యోగ యువత తిరిగి వామపక్ష తీవ్రవాదం వైపు మొగ్గు చూపే ప్రమాదముందని తెలియజేస్తున్నాము. ఆదివాసిలలో నెలకొన్న నిరుద్యోగన్ని రూపు మాపి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రబలుతున్న వామపక్ష తీవ్రవాద ఉద్యమాలవైపు చదువుకున్న ఆదివాసి యువత ఆకర్షితులు కాకుండా ఉండడానికి ఉద్దేశించిన జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసుల లో తీవ్రమైన ఆ భద్రత నెలకొంది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ 5 వ పేరా క్లాజ్ 1 ప్రకారం గవర్నర్ ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన జీవోను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే 5 వ పేరా క్లాజ్ 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా చట్టబద్ధత కల్పించే అవకాశం కూడా ఉందని ఆ దిశగా ఉభయ రాష్ట్రాల ముఖ్య మంత్రులు హెూం శాఖ నిర్వహించే సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేస్తు న్నాము. 1986 నుండి 2020 వరకు జీవో 3 ద్వారా వేలాది ఆదివాసి కుటుంబాలు ఉద్యోగాలు పొందడమే కాకుండా చాలా వరకు అసాంఘిక కార్యక్రమాలకు దూరమవుతూ సామాజిక అభివృద్ధి దిశగా ప్రయాణం సాగుతున్న తరుణంలో జీవో రద్దు ఉదయ తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసి నిరుద్యోగులపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో తెగల అభివృద్ధికిపై ఎనలేని నష్టాన్ని కలిగిస్తుంది. తక్షణమే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకొని జీవో నెంబర్ 3 ని చట్టబద్ధత కల్పించే ఈ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర ముఖ్య సలహాదారుడు గంగరాజు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సుమన్. మాధవరావు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఓ ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

అచ్యుతాపురం : పూడిమడక పంచాయితీ శివారు చినపూడి గ్రామంలో ఏషియన్ పెయింట్స్, అంబుజా సిమెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంటును యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు కన్నబాబురాజు, డీసీసీబి మాజీ చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ) శనివారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ సంస్థ ప్రతినిధులు, పూడిమడక సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ, వై ఎస్ ఆర్ నగర్ పూడి సర్పంచ్ లాలం వాణి శ్రీనివాస్, దుప్పితూరు సర్పంచ్ దేశంశెట్టి శంకరరావు, వైస్ సర్పంచ్ గంగిరి లక్ష్మీరవి, వైసిపి నాయకులు డిఎస్ ఎన్ రాజు, చేపల శ్రీరాములు, పోలవరపు పారునాయుడు, సూరాడ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కౌంటింగ్ వద్ద 144 సెక్షన్ అమలు : సౌత్ ఏసీపీ రాజ్‌కమల్

పరవాడ : మండలానికి సంబందించి ఎంపిటిసి మరియు జడ్పిటిసికి సంబందించి నేడు ఎలక్షన్ ఒట్లు లెక్కింపులో 144సెక్షన్ అమలలో ఉంటుందిఅని సౌత్ జోన్ ఎసిపి బి.వి.రాజ్ కమల్ అన్నారు. శనివారము అయన మండలపరిషత్ కార్యాలయంలో పోటీ చేసిన ఎంపిటీసిమరియు జడ్పిటీసి అభ్యర్ధులుతో సమావేశం ఎర్పాటుచేసారు. ఈ సమావేశంలో ఎసిపి రాజ్ కమాల్ మాట్లడుతూ కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకుఎలక్షన్ కమీషన్ జారీ చేసిన నిబందనలు దృష్ట్యా కౌంటింగ్ సెంటర్ వద్దకు పబ్లిక్ ఎవ్వరు రాకూడదు అన్నారు.పోటీచేసిన అభ్యర్ధులు మరియు ఏజెంట్లు మాత్రమే లోపలికి ప్రవేశంకలదు అన్నారు.

కౌటింగ్ కేంద్రంలోనికి అనుమతి ఉన్నవాళ్ళు తప్పనిసరిగా కోవిడ్ టెస్టు రిపోర్టు తీసుకోనిరావాలి అన్నారు. ఎలక్షన్ కమీషనర్ ఉత్తర్వులు మేరకు గెలిచిన అభ్యర్ధులు ఎటువంటి ర్యాలీలు పెట్టరాదు అన్నారు.కౌటింగ్ కేంద్రానికి సుమారు వందమీటర్ దూరం వరకు ఎటువంటి వాహనాలు పెట్టరాదు అన్నారు.

# గోతులు పూడ్చివేత పనులు ప్రారంభం

**- విజయభాను 'వార్త' కు స్పందన**



దేవరాపల్లి : దేవరాపల్లి - అనంద పురం ప్రధాన రహదారిలో ఏర్పడిన గోతులు పూడ్చివేత పనులు ప్రారంభమయ్యాయి. ఈనెల 16న దారులు 'దారుణం' అయినా... తప్పని తిప్పలు అన్న శీర్షికతో విజయభాను దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం విదితమే. ఈ కథనంపై స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు భారీ గోతులు పూడ్చి వేసే పనులను జోరుగా సాగిస్తున్నారు. ఈ గోతులు కారణంగా ఆర్టీసీ బస్సులను ఆనందపురం లో నిలిపివేసి అక్కడి నుంచి విశాఖపట్నం రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన గోతులు పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు దేవరాపల్లి- అనంద పురం గ్రామాల మధ్య ప్రొక్లయిన్ తో పూడ్చివేసి రోలరు యంత్రంతో చదును చేస్తున్నారు.

# కొత్త కాంప్లెక్స్ నిర్మాణం ఎప్పటికి పూర్తయ్యేనో



భీమునిపట్నం : భీమిలి మెయిన్ రోడ్డు లోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారం మరొకసారి వివాదాస్పదమయ్యే సూచనలు కనపడుతున్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ షాపింగ్ కాంప్లెక్స్ లోని ఎక్కువ శాతం షాపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ కారణంతో భీమిలి జోనల్ కమిషనర్ ఆయా షాపులలో అద్దెకు ఉంటున్న వారిని ఖాళీ చేయమని చెప్పడంతో వారంతా లబోదిబోమన్నారు. అయితే తప్పని సరి పరిస్థితుల్లో వారంతా షాపులు ఖాళీ చేసి ఎక్కడెక్కడో తమ వ్యాపారాలను మళ్ళీ మొదలెట్టుకున్నారు. ఈ షాపులన్నింటినీ పడగొట్టి కొత్త షాపులు కట్టి మళ్ళీ అద్దెలకు ఇస్తారని అనుకుంటున్నవేళ , మళ్ళీ ఇప్పుడు ఈ షాపులను కొట్టడంలేదనే వదంతి వినిపిస్తోంది.

ఇదే నిజమైతే వారందరినీ అనవసరంగా ఖాళీ చేయించినట్టే మరి. దాని వలన చిన్న వ్యాపారస్తులకు ధన నష్టం తో పాటు అన్ని రకాల ఇబ్బందులు కలిగాయి. మరి ఇప్పటి కిప్పుడు అధికారులు మనసు మార్చుకోవడానికి గల కారణాలేంటో తెలియడంలేదు.

# సత్యదేవుడ్ని దర్శించిన ఏపి జెన్ కో ఎండి శ్రీధర్ దంపతులు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వార్ని శనివారం ఏపి జెన్ కో ఎండి శ్రీధర్ దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. ఈ కార్య క్రమంలో సూపరింటెండెంట్ రమణ, టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల గోవిందు, పెద్దింటి తలు పులయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి మాక్స్ మరియు నాబార్డ్ వారి సంకల్పఫల ద్వితీయ వార్షికోత్సవ సమావేశం



పరవాడ : పరవాడ మండలం పెద ముసిడి వాడ గ్రామంలో సంకల్పఫల రైతుఉత్పత్తి దారుల కంపెనీ ద్వితీయ వార్షిక మహాజనసభ నిర్వహించారు. ఇందులోభాగంగా కంపెనీ చైర్మన్ సీతిని అప్పారావు అధ్యక్షతన మహా సమావేశం జరిగింది. 2020-2021ఆర్థిక సంవత్సరం లో కంపెనీ ద్వారా 16.45 లక్షల విలువ గల రైతులు పండించిన పంట ఉత్పత్తులను విక్రయించగా రూ 5400/-రూపాయలు నికర లాభం ఆర్జించిందని కంపెనీ చైర్మన్ సీతిని అప్పారావు సభలో వెల్లడించారు, వార్షిక నివేదికను సీఈఓ మామిడి వెంకటేశ్వర్లు సభ్యులకు చదివి వినిపించారు, ఈ ఆర్థిక సంవత్సరంలో రైతుఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా రైతులకు మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టాలని బోర్డ్ డైరెక్టర్లు తీర్మానిం చారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సభ్యులు, వ్యవసాయ అధికారులు సుసుమ లిల్లీ, హారిక , మార్కెటింగ్ మేనేజర్ కిషన్,సీఈఓ వెంకటేశ్వర్లు, పోతల నుకారత్నం. మడక చిలకమ్మ విజయ. దుల్లా చెల్లారావుమాటూరి రమణమ్మ. మజ్జి అప్పారావు. దుల్లా రమణమ్మ తదితరులు పాల్గోన్నారు.

## సంపత్ వినాయకునికి విశేష అలంకారం

విశాఖపట్నం : నగరంలోని ఆశిల్‌మెట్ట పై వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో స్వామివారికి తొమ్మిదవ రోజున విశేష అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పి.మోహన్ స్వామి శైవాగమ సాంప్రదాయంలో మంగళ ధ్వని వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి పంచామృత అభిషేకం చేసి గజమాలలతో విశేషంగా అలంకరించి అష్టోత్తరము ప్రత్యేక పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యం సమర్పించి దివ్య మంగళ హారతి ఇచ్చారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి ఆర్ చోలన్ స్వామివారిని దర్శించుకుని లోకమంతా క్షేమంగా ఉండాలని సంపత్ వినాయకుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి నాథుని కి బంగారు హారం విరాళం





సింహాచలం : విశాఖపట్నం కైలాస్ మెట్టకు చెందిన బి.ఝాన్సీరాణి సుమారు 45 గ్రాముల బంగారు హారం సింహాద్రి నాధునికి విరాళంగా అందించారు. శనివారం కుటుంబ సభ్యులతో సింహగిరి కి చేరుకొని శ్రీ స్వామివారికి బంగారు హారం పట్టు వస్త్రాలను ఈ ఓ సూర్యకళకు అంచేయగా వీరికి స్వామి దర్శనం కల్పించి వేద ఆశీర్వచనం అందించారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పట్టవస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు.

## సి.ఎస్.ఆర్ ఆర్థిక సహకారం తో
## దివ్యాంగులకు చక్రాల కుర్చీలు, కృత్రిమ అవయవాలు పై సూచనలు





పాడేరు : ది ఎబిలిటీ పీపుల్ విశాఖ పట్నం, (ఎల్టిటి) సి.ఎస్. ఆర్ ఆర్థిక సహకారం తో మరియు ఎస్ ఆర్ఈటి కాలేజ్ ఆఫ్ పీజియోథెరపీ విజయ నగరం సౌజన్యంతో, (ఐటిడిఎ) పాడేరు ఆధ్వర్యంలో శనివారం 48 మంది దివ్యాంగులు (ముఖ్యంగా పక్షవాతం, వెన్ను పూస గాయపడిన వ్యక్తులు, అంగవైకల్యం,పోస్ట్ పాలియో) వారికి స్క్రీనింగ్ మరియు మెజ ర్మెంట్ జరిగింది. పైన పేర్కొన్న 48 మంది దివ్యాంగులకు, చక్రాల కుర్చీలు మరియు కృత్రిమ అవయవాలు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యంగా మహిళలు పిల్లలు హాజరైయ్యారు. ప్రతి వారం 2 రోజులు మా సొంత వాహనం పై ట్రైబల్ ఎరియా లకు వచ్చి సర్వీసును అందిస్తా మన్నారు.

ఈ కార్యక్రమాంలో...

ముఖ్యంగా (ఎస్ఆర్ఈటి) మరియు ఐ.టి.డి.ఎ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడా.సిద్ధార్థ. డా.ఆలోక్ శేషు.డా.శ్వేత.డా. శిరీష, డా.మల్లికా, తార, మనోజ్, సుందంరావు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్ననాయకుడు వినాయకుని ఆశీస్సులతో
## ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

**35 వార్డు లో పలు ప్రాంతాల్లో మహా అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న మన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**

విశాఖపట్నం : 35 వార్డు లో పలు ప్రాంతాల్లో మహా అన్న సంతర్పణ కార్యక్రమంలో మన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొని జయప్రదం చేశారు. విఘ్ననాయకుడు వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా శనివారం అయన వినాయక ప్రతిమను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వార్డ్ పరిధిలో ప్రతిష్టించి న వినాయక ప్రతిమను సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు.ఈసందర్భంగా రామకృష్ణ కూరగాయల మార్కెట్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులమత భేదాలతో సంబంధం లేకుండా నిర్వహించే పండుగగా వినాయక చవితిని అభి వర్ణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలు నూరుశాతం నెరవేరేలా చూడాలని స్వామిని ప్రార్ధించినట్లు తెలిపారు. విఘ్నాలు తొలగి అందరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని, స్వామి దయతో రాష్ట్రం మరింత పురోగతి సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. వార్డులో రామిరెడ్డి ఏర్పాటు చేసిన రామకృష్ణ కూరగాయల మార్కెట్ దగ్గర వినాయక ప్రతిమను ధార్మించారు ప్రభుత్వ నిబంధన ల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కోవిద్ నిబంధనలు ఎక్కడా ఉల్లంఘించ వద్దని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. మాస్కు తప్పని సరిగా ధరించిన వారిని మాత్రమే దర్శనానికి అనుమతించాలని కోరారు. వార్డులో వైభవంగా జరుగుతున్న వినాయక ఉత్సవాల్లో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వినూత్నంగా ఏర్పాటు చేసి న విఘ్నేశ్వరుడు ని దర్శించుకున్న విల్లూరి భాస్కర రావు 35వ వార్డు లో చిల్ల రామిరెడ్డి అధ్వర్యంలో నిర్వాహణలో మహా అన్న సంతర్పణ లు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా విల్లూరి భాస్కర రావు హాజర య్యారు. నిర్వాహకుల ను అభినందించారు. విల్లూరి వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వినాయకుని దర్శించుకున్నారు.

## కిసాన్ మోర్చ అధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా
## కిసాన్, జవాన్ సమ్మాన్ దివస్ కార్యక్రమం

విశాఖపట్నం : కిసాన్ మోర్చ అధ్వర్యంలో పద్మనాభం మండలం, బిజేపి మండల పార్టీ కార్యాలయంలో, గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా,కిసాన్ , జవాన్ సమ్మాన్ దివస్ కార్యక్రమంలో జిల్లా ఆదర్శ రైతులు, అందరికీ, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా హాజరైన, మాజి కిసాన్ మోర్చా, రాష్ట్ర కార్యదర్శి కె.వి. రమణ గారు, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, కలిదిండి వసంత కుమార్ వర్మ, జిల్లా కిసాన్ మోర్చా, ప్రధాన కార్యదర్శి, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజేపి పద్మనాభం మండల అధ్యక్షులు, రెడ్డి పల్లి శ్రీనివాసరావు, పద్మనాభం మండల ఇంచార్జ్, ఉప్పాడ అప్పారావు, పాల్గొని, పద్మనాభ%శీ% మండలం, ఆదర్శ రైతులను ఉద్దేశించి, ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన, పథకాల గురించి, రైతులందరికీ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, రైతుకి, వ్యవసాయ పెట్టుబడి కింద, సంవత్సరానికి, 6000, మూడు విడతలుగా, నేరుగా, రైతు ఖాతాలో జమ చేయ బడింది. కిసాన్ క్రెడిట్ కార్డులు, పంటల బీమా పథకం, రైతులు పంటలకు సరఫరా చేయడానికి ప్రత్యేక రైలు ఏర్పాటు, రైతు పెన్షన్ పథకం, మధ్యవర్తి రహిత రైతు వ్యవసాయ బిల్లు, ప్రవేశపెట్టడంలో, నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారతదేశంలో, రైతులకు, అన్ని విధాల ఆదుకుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో, పాల్గొన్నవారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ, పాలూరి కృష్ణారావు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, సారిక ప్రకాశ్ రావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శులు, కె. పేర రాజు, గండి లక్ష్మీ రావు, బిజెపి పద్మ మండలం, యువ మోర్చా అధ్యక్షులు, హంస మహేష్, మండల కిసాన్ మోర్చ అద్యక్షులు టి.ఎల్లయ్య గారు ,గెద్ద అప్పలనాయుడు గారు వీరితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉక్కు పరిరక్షణకు 21న పాదయాత్ర
## గోడపత్రిక ఆవిష్కరణ : సీపీఐ

గాజువాక : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ ఈనెల 21న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్ర గోడపత్రికను శుక్రవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. పారిశ్రామిక ప్రాంతం జింక్ గేటు నుంచి కూర్మన్నపాలెం వరకు జరిగే పాదయాత్రలో ఉక్కు కార్మికులు, గాజువాక నియోజకవర్గం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు డి.ఆది నారాయణ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే అనంతపురంలో ప్రారంభమైన పాదయాత్ర అదేరోజు కూర్మన్న పాలెంలో ముగుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయ కులు ఎ.మసేనురావు, కె.ఎస్.ఎన్.రావు, డొక్కా నరసింగరావు, నరేష్‌కుమార్, రాజబాబు, తాండ్ర కనకరాజు, జి.రాజు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు.

ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ,వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ అతి కొద్ది మంది సిబ్బందితో ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ఎం.కె.టి.వి.ప్రసాద్,ఆలయ సూపరింటెండెంట్ పర్వత.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు ఇంటి దాడిని
## ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : ఉండవల్లిలో నివాసం ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటి పై చంద్రబాబు నాయుడుపై దాడికి వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ వారి వర్గీయులు ప్రయత్నించడం అప్రజా స్వామికమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాలరాసే విధంగా అధికార పార్టీ నాయకుల తీరు కనిపిస్తుందని చంద్రబాబు నాయుడు పై వారి నివాసం పై జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండిం చాలని అధికారంలో ఉన్నామని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తే ప్రజలు ఊరు కోరని ప్రజా క్షేత్రంలో ప్రజలు బుద్ధి చెబుతారని రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించే ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండవలసిన అధికార పార్టీ నాయకులు రౌడీల్లా ఇంటి మీద దాడి కి వెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు ఉన్నప్పటికీ రౌడీలా గూండాల్లా ఫోటో దిగడం దౌర్జన్యాలు చేయడం ఆ ప్రజాస్వామ్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్ గా నియమితులైన తొలి ఆదివాసి మహిళ అయినా డాక్టర్ గుమ్మడి అనురాధని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన అరకు ఎంపీ భర్త నేను సైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్**

**డాక్టర్ గుమ్మడి అనురాధ ని పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి, శుభాకాంక్షలు తెలిపిన శివ ప్రసాద్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్ గా మొట్టమొదటిసారిగా మహిళ నియామకం అవ్వడం, అందులోనూ ఆదివాసి మహిళ నియామకం అవ్వడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో రాన్నున రోజుల్లో కళాశాలలో మంచి మంచి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా కోరారు.**



## నూతనంగా నియమితులైన మాలమహానాడు ఇన్‌ఛార్జిగా రేబాక రాముకు
## దళిత నాయకులు ఘన సన్మానం

విశాఖపట్నం : విశాఖ యలమంచిలి నియోజకవర్గం మాలమహానాడు ఇన్చార్జ్ గా రేబాక రామును నూతనంగా నియమించిన సందర్భంగా ప్రముఖ జిల్లా కోర్టు న్యాయవాది మరియు విశాఖ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ జెసి రామకృష్ణ మరియు అతని సతీమణి కొత్తూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జల్లూరి వెంకట రాజ్యలక్ష్మి, కొత్తూరు మాజీ ఎంపీటీసీ జల్లూరి చంద్రరావు, దళిత నాయకులు రేబాక నాగేశ్వరరావు, అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్త చాపల రాము, ఏఎంబి యూత్ ప్రెసిడెంట్ మామిడి రాము, గుడాల ఆనంద్ కుమార్, మామిడి గణేష్,రేబాక నరేష్ కుమార్, కాళ్ళకుర్స అప్పారావు, ఉప్పలపు లక్ష్మి నరసింహ, టి నరసింహ మూర్తిలు కలసి రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో జెసిఆర్ అడ్వకేట్స్ కార్యాలయంలో రేబాక రామును ఘనంగా ఆహ్వానించి అంబేద్కర్ షీల్డ్ ఇచ్చి ఘనంగా సత్కరించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ మాల మహానాడు ఇంచార్జి రేబాక రాము మాట్లాడుతూ సమాజంలో దళితులపై జరుగుతున్న దాడులపై తీవ్రంగా ఖండిస్తున్నాం అని దళిత మహిళలపై జరుగుతున్న అత్యాచారకాండలపై స్పందిస్తూ మాట్లాడుతూ నిందితులకు తీవ్రమైన కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో దళితులు స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళు పూర్తయినప్పటికీ నిరక్షరాస్యత, కుల వివక్షత, కొనసాగుతుందని అందు పై చట్టపరమైన న్యాయ అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధిపత్య కులాల పోరు నుండి దళితులు విముక్తి పొందాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ కులాలకు రాజకీయ చైతన్యం కావాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని రాజ్యాధికారం తోనే మన సామాజిక సమస్యలను పరిష్కరించుకోగలమని ప్రసంగించారు.

మరీ ముఖ్యంగా నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం తో చర్చించి తద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులు స్పందించని ఎడల తన పోరాట పటిమతో విస్తృత స్థాయిలో చర్చలకు దిగి ఉద్యమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు.

## అయ్యన్నపాత్రుడు అనుచిత వ్యాఖ్యలపై
# మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**- కేసు నమోదు చేయాలని విశాఖపట్నం వైకాపా లీగల్ సెల్ ప్రతినిధులు డిమాండ్**



విశాఖపట్నం : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన సీఎం జగన్మోహన్ రెడ్డి పైన మరియు మంత్రుల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తూ విశాఖపట్నం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు జి.ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ పట్నం పార్లమెంటరీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ మరియు లీగల్‌సెల్ ప్రతి నిధులు ఫిర్యాదు చేశారు.

బాధ్యత కలిగిన సీఎం జగన్ మోహన్ రెడ్డి పై అతని క్యాబినెట్ మం త్రుల పై తప్పుడు ప్రచారాలు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం మాజీ మంత్రి చింతకాయల కు తగదన్నారు.

తప్పుడు కూతలు కూసిన చింతకాయల అయ్యన్నపాత్రుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లీగల్ సెల్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

# మైగ్రేన్‌కు చెక్ పెట్టండిలా

మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు అటువంటి మైగ్రేన్ తలనొప్పికి విరుగుడుగా ఆకుప చ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యు లు చెబుతున్నారు.చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి.వీటన్నింటినీ ఆ వచ్చి న డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్ధుబాటు చేయాలి. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లు తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నెట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగి పోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు.

నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనయ్యేది ఎక్కు వగా ఆడవారేనని సర్వేలు చెబుతున్నాయి. మగవారు కేవలం సంపాదించడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఇం ట్లో చిన్నచిన్న విషయాలన్నింటినీ ఆడవారే దగ్గరుండి మరీ చూసు కోవాల్సివస్తోంది. ఉదయం లేచిన దగ్గరనుంచి పాలబిల్లు, కరెంట్ బిల్లు, ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం, అవసరం అనుకుంటే బ్యాంకులకు వెళ్లి గోల్డ్ లోన్ తీసుకురావడం వంటి పనులతో పాటు రొటీన్‌గా తెచ్చే కూరగాయలు, ఇంటి సరుకులు ఇవన్నీ ప్లాన్ చేసుకుని తీసుకురావడంలో మహిళలు ప్రధానపాత్ర వహి స్తున్నారు.

మగవారు కేవలం ఒక పదివేలు లేకపోతే 12 వేలు సింపుల్‌గా తమ భార్యల చేతుల్లో పోసేసి చేతులు దులుపు కుం టున్నారు. మళ్లీ ఆ డబ్బులతోనే చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి వీటన్నింటినీ ఆ వచ్చిన డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్ధుబాటు చేయాలి. మళ్లీ మధ్యలో డబ్బుకోసం చెయ్యిచాచాల్సివస్తే భర్తలు నీకిచ్చిన డబ్బుకు లెక్కచెప్పమంటూ దబాయిస్తుంటారు. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లూ తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నె ట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యు లు చెబుతున్నారు.

ఇప్పుడుఅటువంటి మగ్రేన్‌తలనొప్పికి విరుగు డుగా ఆకుపచ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటి ని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యులు చెబు తున్నారు. మైగ్రేన్ ఉన్నవారు తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నపుడు గ్రీన్ యాపిల్ వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంద ని చికాగోలో జరిపిన పరిశోధనలో తేలింది. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్‌కు బదులు గ్రీన్ యాపిల్ వాసన పీల్చిచూడండి తేడా మీకే తెలుస్తుందని నిపుణులంటున్నారు. పెయిన్ కిల్లర్స్‌కు ఇది మంచి ప్రత్యామ్నాయం.

వాసన పడనివారు పీల్కినప్పటికీ ఎటువంటి దుష్ఫలితాలూ ఉండవంటున్నారు.

యాపిల్‌ను జ్యూస్, స్నాక్స్ రూ పంలో తీసుకున్న వారు రిలాక్స్‌డ్ గా , సంతోషంగా ఉంటున్నార ని సర్వేలు చెబుతున్నాయి. సాధారణంగా మన దేశంలో ఎక్కు వగా సిమ్లా యాపిల్స్ ఎక్కువ వాడకంలో ఉంటాయి.

## పూలు సువాసనలకే కాదు...
# ఆరోగ్యాన్నీ ఇస్తాయి

పూలు కళ్లకు అందంగా కనిపిస్తాయి. పూలను చూస్తుంటే ఏదో తెలియని ఆనందం, ప్రశాంతత కలుగుతుంది. ఒక్కొక్క పూవుది ఒక్కో సువాసన. పూల రంగు, సువాసనల ప్రభావం మనిషి మీద ఉంటుంది. ఈ పూల రేకులతో, మొక్కలలోని హార్మోన్లు ఉంటాయి. ఇవి మనిషికి మేలు చేసేవి. అందుకే ఔషధాల తయారీలో పూలను వాడుతారు. గులాబీ పూలు మనిషి మూడ్‌ను మారుస్తాయి. ఎంతో విచారంలో ఉన్న వారికి గులాబీలు అందించినట్లయితే వారి మనసులో ఆనందం మొదలవుతుంది.



గులాబీల నుండి తీసిన రసాయనాలు మానవ కాలేయం, పిత్తాశయాల పనితీరును మెరుగుపరుస్తాయి.

మేరీగోల్డ్ పూలు యాంటీసెప్టిక్‌గా పనిచేస్తాయి. గాయాలకు రాసే ఆయింట్‌మెంట్లలో ఈ పూలు ఉపయోగిస్తారు. చమేలీ పుష్పాలు పేగు పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తాయి. రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. కడుపునొప్పి, నోటిలో నంజు పొక్కు నుండి ఉపశమనం కలిగిస్తుంది. డాంజిలియన్ పూలు రక్తలేమి, కామెర్ల చికిత్సలో వాడుతున్నారు.

## సాధారణ శ్వాసకు ప్రాణాయామానికి తేడా ఏంటి..?

ప్రాణాయామానికి సాధారణ శ్వాసకు తేడాలున్నాయి. సాధారణ శ్వాసలో తక్కువ మోతాదులో ఆక్సిజన్ తీసుకుని, తక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదలడం జరుగుతుంది. అదే ప్రాణాయామం విషయానికి వస్తే ఎక్కువ మోతాదులో ఆక్సిజన్ పీల్చుకుని ఎక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదులుతాం. సాధారణ శ్వాసక్రియలో శ్వాస తీసుకోవడం వేగంగా జరుగుతుంది. నిమిషానికి పన్నెండు నుంచి పదిహేను వరకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి. అదే ప్రాణాయామంలో శ్వాసక్రియ నిదానంగా జరుగుతుంది. నిమిషానికి ఐదు నుంచి 8 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి.సాధారణ శ్వాసపై మనకు అదుపు ఉండదు. అది అప్రయత్నంగా జరిగిపోతూ ఉంటుంది. అయితే ప్రాణాయామంలో శ్వాస మీద ప్రత్యేక ధ్యాస ఉంటుంది. ప్రతి మార్పును గమనిస్తూ ఉంటాం. సాధారణ శ్వాస తీసుకునేందుకు ఎటువంటి నిబంధనలు ఉండవు. అదే ప్రాణాయామం చేయడానికి పూరక, కుంభక, రేచక, శూన్యక నియమాలను పాటించడం జరుగుతుంది. సాధారణ శ్వాసలో చింతలూ, చికాకులూ మనల్ని వదిలిపెట్టవు. అదే ప్రాణాయామం విషయానికి వచ్చేసరికి మనలో ఆందోళనలు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరక, మానసిక సమస్యలు క్రమంగా దూరమవుతాయి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'


❍ పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది.

❍ ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్ట తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది.

❍ ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా!

మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినదైనా ఇంచుమించు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.



## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.




# అందమే ఆరోగ్యం



ఆనందంగా ఉన్న వారు. ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ శక్తి వంతంగా ఉంటారు. సమాజంలో అందరితో కలిసిమెలసి ఉంటారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా సంతోషంగా ఉండేవారు సమస్యలను సమర్థతతో ఎదుర్కుంటారు. మనం ఎప్పుడూ సంతోషంగా జీవించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి.వాటిని పాటించి నట్లైతే ఆరోగ్యాన్ని పెంపొందించుకుని ఆరోగ్యంగా జీవించవచ్చు

జీవితంలో ఆనందకరమైన సంఘటనలు జరిగినా అలాంటి సందర్భాల్లో పాలుపంచుకున్నా ఎంతో హాయిగా ఉన్నట్టు మనసు ఉరకలు వేస్తున్న ట్టు ఉంటుంది. తక్కువ ఆనందంగా ఉండే వారికంటే ఎక్కువ సంతోషంగా ఉన్నవారే ఆరోగ్యంగా ఉంటారు.జీవితాన్ని హాయిగా ఆనందంగా అనుభవించగలరు. సంతోషంగా ఉండడం వల్ల వారి యొక్క లక్ష్యాలను మరింత శక్తి సామర్థ్యంతో సాధించుకోగలరు. లక్ష్యసాధనలకు చక్కటి మార్గాలను అనుసరిస్తారు.ఆనందమే ఆరోగ్యానికి మారుపేరు అని నిపుణులు తెలుపుతున్నారు.

మీరు ఇతరుల కంటే ఐదు సంవత్సరాల నుండి తొమ్మిది సంవత్సరాలు ఎక్కువగా బతుకుతారు. ఎందుకంటే వీరు అంత ఆరోగ్యంగా ఉంటారు. త్వరగా జబ్బుపడే అవకాశం ఉండదు. రోగనిరోధకశక్తి వ్యవస్థలు ఆరోగ్యంగా ఉంటాయి.ఎటువంటి ఇన్‌ఫెక్షన్‌కైనా తట్టుకునే శక్తి సొంతం చేసుకుంటారు.ఎప్పుడూ అన్ని వేళలా సంతోషంగా ఉండేవారి శరీరంలో ఎండార్ఫిన్స్ బాగా విడుదలై సంతోషాన్ని ఉద్దీపనం చేస్తాయి. దాని ద్వారా ఆరోగ్యం వృద్ధి చెందుతుంది.సంతోషంగా ఉంటే ఎండార్ఫిన్ అధికంగా విడుదలై ఉత్తేజవంతమైన జీవితాన్ని గడపగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

ఆనందంగా ఉండడం వలన ఒత్తిడి తగ్గుతుంది, ఆరోగ్యం అధికమవుతుంది. ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెరుగుతాయి. మార్పును త్వరగా స్వీకరిస్తారు. అలసట తగ్గుతుంది. క్లిష్ట సమయాలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.ప్రేరణ శక్తి అధికమౌవుతుంది. గాఢ నిద్ర పడుతుంది.

సంతోషానికై. అధిక సంతోషం మెరుగైన ఆరోగ్యం కోసం ఎండార్ఫిన్స్ విడుదలను పెంచడం, నియంత్రించడానికి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. జీవితంలో మనకు ఆనందాన్ని, హాస్యాన్ని కలిగించి హాయిగా నవ్వించి ఉత్తేజపరచగల కొన్ని అంశాలను మనం ఎంచుకోవాలి.మీకు ఇష్టమైన జాబితా ఒకటి రాసుకోండి . అది స్నేహితులతో కలిసి పార్కులకు వెళ్ళాలని దేవాలయాలకు వెళ్ళాలని సినిమాలకు వెళ్ళాలని లేదా ఇంట్లో కూర్చుని స్నేహితుల తో ఆటలాడుకోవాలని, చిన్నప్పుడు జరిగిన చిలిపిపనులు అప్పటి జ్ఞాపకాలను. నెమరు వేసుకుంటూ కబు ర్లు చెప్పుకోవాలని, వారితో కలిసి భోజనం చేస్తూ గడపాలని. ఇలా పలురకాలుగా అనుకుంటారు.ఇలా ఎవరికి ఇష్టమె%న వాటిని వారు ఎంచుకోవచ్చు.

ప్రదేశాల జాబితా... మీరు ముందుగా ఒక పేపరు తీసుకుని మీరు చూడాలనుకున్న స్థలాలు ప్రదేశాలు పర్వతాలు ఎమైనా కావచ్చు. వాటిని ఒక జాబితాగా ఏర్పాటు చేసుకోండి. మీకు సంతోషాన్ని కలిగించే స్థలా లు, మీరు చూడాలనుకున్నవి, చూసినవి, ఇంతవరకూ చూడనివి గుర్తించాలి.

మీరు చూడాలనుకున్నవి నగరం లేదా సము ద్రం, నది, సరస్సు, పుణ్యక్షేత్రాలు, లేదా ప్రసిద్ధిచెందిన కార్యాలయాలు విశ్రాంతి కార్యాలయాలు, మీరు చిన్నప్పు డు పెరిగిన ప్రదేశం, మీకు ఎంతో ఇష్టమైన పంటపొలా లు ఇలా మీకు మరేవైనా గానీ సంతోషాన్ని కలిగించేవి కావాలి.

మధుర జ్ఞాపకాలు...మరిచిపోలేని మీ మధురమైన అనుభవాలు, స్కూల్లో చదువుతున్నరోజుల్లో మీరు చేసిన అల్లరిపనులు తోటి స్నేహితులతో కలిసి క్లాస్‌కి వెళ్లకుండా మామిడ తోటకు వెళ్ళి తోటమాలికి తెలియకుండా కాయలు కోయడం, ఆ తోటలో ఆటలాడుకోవడం, డిగ్రీ పూర్తిచేసిన కాలేజీ రోజుల్లో స్నేహితులతో కలిసి సినిమాల కు వెళ్ళడం, ప్రేమలో పడడం, మీ స్నేహితులు గానీ మీకు ఇష్ట మైన టీచ ర్‌గానీ మీ తల్లిదండ్రు లుగానీ మీ కోసం ఏవైనా బహుమతు లు కొనిచ్చినప్పుడు మీకు ఆనందం కలిగిన అనుభవాన్ని...ఇలా గుర్తుకుతెచ్చుకొని సరదాగా మాట్లాడుకోవచ్చు. ఇష్టమైన వారు ఇచ్చిన బహుమతులను వారికి గుర్తుగా వాటిని జాగ్రత్తగా దాచుకోవడం అవి చూసినప్పుడు ఆనందాన్ని సైతం పొందవచ్చు.

నచ్చిన పనులు... మీకు నచ్చిన చెట్లు, పుష్పం వాటినుంచి వచ్చే సువాసన సుగంధ ద్రవ్య పరిమళం, వర్షం పడుతున్నప్పుడు వచ్చే వాసన, పండ్లరుచి చాక్లెట్ రుచి, లేదా వైన్, సూర్యాస్తమయం రంగు, నీలి ఆకాశంలో ఎగురుతున్న పక్షులు, అప్పుడే విరబూసిన పండు వెన్నెలలో కూర్చోవడం, సాయంత్రం వేళ చల్లగా వీచే గాలిలో పచ్చని చెట్ల మధ్య ఉయ్యాల ఊగడం, మంచి దుస్తుల రంగులు ఇలా ఏవైనా కావచ్చు. పక్షుల కిలకిలారావాలు, మనం పెంచుకున్న చిలకమ్మ పలుకులు, మీ ఇంట్లో మీతో ఉండే పెంపుడు జం తువులు, మీ చుట్టూ తిరుగుతూ మీపట్ల ఎంతో ప్రేమతో ఉన్న నేస్తాలు, సముద్ర ఘోష, లేదా ఇష్టమైన రాక్ సంగీతం, సంప్రదాయ సంగీతం ఏదైనా కావచ్చు. మీ మనసుకు సంతోషాన్ని, హాయిని గొలిపే అనుభూతిఅంశాల జాబితాను మీరు సిద్ధం చేసుకోండి.

మీకు కావల్సిన ఎండార్ఫిన్స్, ఆనం దం కలిగించే హార్మోన్లు వీటివల్ల విడుదలవుతాయి.ఇంకా మీకు ఆనందాన్ని కలిగించే అంశాలు ఉన్నా కూడా చేర్చుకోవచ్చు. ప్రతి రోజూ మీరు నిర్వహించదగిన కార్యక్రమాలు, మీ ఇంట్లో లేదా ఎక్కడె%నా మీకు నచ్చిన బొమ్మలు,మీకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మీ పెదాలపై చిరునవ్వు చిందించి, హృదయం పులకింపచేసే సంఘటనలు, మీకు నచ్చిన సంగీతం వినాలన్న పాటలు పాడలంటే వెంటనే పాడేయండి... కథలు, కవిత్వాలు, పుస్తకాలు చదవాలంటే చదవండి. వాటిని ఎట్టి పరిస్థితిలో ఆపకండి. ఎందుకంటే మీకు నచ్చిన, ఇష్టమైన కార్యక్రమాలు ఏవి చేసినా మీలో ఎండార్ఫిన్స్ విడుదలై అవి సంతో షాన్ని ఆధికం చేస్తాయి.

ఇలా ఆచరించండి...అప్పుడప్పుడూ చేయదగిన, చేయాలనుకునే జాబితాలో వాటిని అచరించడానికి అవకాశం కల్పించుకోవాలి. సెలవు రోజులలో పిల్లలతో కలిసి ఎక్కడికైనా వెళ్ళడం. నచ్చిన ప్రదేశాలు పర్వతాలు ఎక్కడం, సంస్కృతిక కార్యక్రమాలు చూడండి. దూరంగా ఉన్న స్నేహితులను కలవడం.వారానికి ఒకసారి బయట కి వెళ్ళి మీకు ఇష్టమైన వాటిని తినడం మీ ఇంట్లో వాళ్ళకు తీసుకొచ్చి ఇవ్వడం, మొక్కలు పెంచడం, అలా ఆరుబయట తిరగడంలాంటివి చేయాలి.ఏమీ చేయకపోవడం కన్నా అప్పుడప్పుడు ఆచరించడం మంచిదే కదా! మనకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళినప్పుడు అక్కడి నుండి కొన్ని వస్తువులను తీసుకొస్తూంటాం కదా! వాటిని మీరు ఇళ్ళల్లో దాచుకోవడం లేదా అలంకరిం చుకోవడం చేస్తుంటాము.

రంగు, రుచి, వాసన దృశ్యం, స్పర్శ లాంటి అంతర్భాగాల అమరిక నేరుగా ఎండార్ఫిన్స్ విడుదలను నియంత్రించే మెదడులోని కేంద్రాన్ని తాకుతాయి. అంటే రంగులు సైతం ప్రభావం చూపుతాయి.

# నడుము నొప్పి అపోహలు

మనలో చాలామంది ఎప్పుడో ఒకప్పుడు నడుము నొప్పి బాధను అనుభవించినవారే. ప్రతి 10 మందిలో కనీసం 8 మంది ఏదో సమయంలో దీని బారినపడుతున్నట్టు అంచనా. ఈ నడుము నొప్పిపై అపోహలూ ఎక్కువే. వ్యాయామం చేస్తేనో, బరువులు ఎత్తితేనో నడుము నొప్పి వస్తుందని ఎంతోమంది అనుకుంటూ ఉంటారు. ఇది వస్తే పూర్తిగా మంచంపై విశ్రాంతి తీసుకోవాల్సిందేనని భావిస్తుంటారు. అసలు ఇలాంటి అపోహల్లో నిజమెంతో తెలుసుకుందామా...

**ఎప్పుడూ నిటారుగానే కూచోవాలి:**

ముందుకు వంగి కూచోవటం వల్ల వెన్నెముకకు హాని కలుగుతుందన్నది నిజమే. కానీ పూర్తి నిటారుగా, చాలాసేపు అలాగే కూచున్నా వెన్నెముక త్వరగా అలసిపోతుంది. కాబట్టి ఎక్కువ సమయం కూచోవాల్సి వస్తే.. కుర్చీ వెనక భాగానికి వెన్ను ఆనించి, కొద్దిగా ముందుకు వంగి కూచోవాలి. కాళ్లు నేలను తాకుతుండేలా చూసుకోవాలి. ఎప్పుడూ కూచునే ఉండకుండా.. గంటకోసారి లేచి కాస్త అటూఇటూ నడవటం.. ఫోనులో మాట్లాడటం వంటి పనులను నిలబడే చేస్తుండటం మంచిది.

**మరీ బరువైన వస్తువులను ఎత్తరాదు:**

ఎవరికైనా శక్తికి మించిన బరువులను ఎత్తటం శ్రేయస్కరం కాదు. అయితే నడుమునొప్పి విషయంలో ఎంత బరువు ఎత్తుతున్నామన్న దానికన్నా ఎలా పైకి లేపుతున్నామన్నదే కీలకం. ఆయా వస్తువులను దూరం నుంచి వంగి ఎత్తటం కాకుండా.. వాటికి దగ్గరగా వచ్చి మోకాళ్ల మీద కూర్చుని పైకెత్తాలి. వెన్ను నిటారుగా ఉండేలా, శరీరం బరువు కాళ్లపై సమంగా పడేలా చూసుకోవాలి. ఈ సమయంలో శరీరం పక్కలకు తిరిగినా, వంగినా వెన్నెముకను దెబ్బతీస్తుంది.

**పూర్తి విశ్రాంతి తీసుకోవటమే మంచి చికిత్స :**

చిన్న చిన్న గాయాలు, బెణుకుల వంటి కారణంగా హఠాత్తుగా నొప్పి వస్తే విశ్రాంతి తీసుకోవటం మంచిదే. అయితే పూర్తిగా మంచం మీదే పడుకోవాలనేది మాత్రం అపోహ. ఒకట్రెండు రోజులు కదలకుండా పూర్తిగా మంచం మీదే ఉండిపోతే నడుము నొప్పి మరింత ఎక్కువ అవుతుంది.

**గాయాల వల్లనే నొప్పి కలుగుతుంది :**

ఒక్క గాయాలే కాదు.. వయసుతో పాటు వచ్చే వెన్నుపూసల అరుగుదల, రకరకాల కండరాల సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు, జన్యుపరమైన కారణాల వంటివి కూడా నడుము నొప్పికి కారణమవుతాయి.

**బక్క పలుచని వారికి నొప్పి రాదు :**

బరువు ఎక్కువ ఉన్న వారికి నడుమునొప్పి బాధలు ఎక్కువన్న మాట నిజమేగానీ అలాగని బక్కగా ఉండే వారికి నడుము నొప్పి రాదనుకోవటానికి లేదు. నడుము నొప్పి ఎవరికైనా రావొచ్చు. నిజానికి ఆహారం సరిగా తీసుకోకుండా చాలా సన్నగా ఉండేవారికి ఎముక క్షీణత ముప్పూ ఎక్కువే. ఇలాంటి వారికి నొప్పులే కాదు, వెన్నెముక విరిగే ప్రమాదమూ ఉంటుంది.

**వ్యాయామం వెన్నెముకకు హాని చేస్తుంది :**

ఇది చాలా పెద్ద అపోహ. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే వెన్నునొప్పి రాకుండా నివారించుకునే వీలుంది. తీవ్ర గాయాల కారణంగా వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి వెద్యులు ప్రత్యేక వ్యాయామాలు సూచిస్తారు. ఇక నొప్పి తగ్గిన తర్వాత తగు వ్యాయామాలు చేయటం ద్వారా మున్ముందు మళ్లీ నడుము నొప్పి బారినపడకుండా చూసుకోవచ్చు.

**నిర్లక్ష్యానికి మూల్యమెక్కువ**

నడుము యాంజెనాకు సరైన చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేస్తే.. పురుషాంగానికి రక్తప్రసరణ మందగించి, సామర్థ్య సమస్యలు తలెత్తవచ్చు. రెండో సమస్య- పాదాలకు రక్తప్రసరణ తగ్గిపోవటం. దీనివల్ల పాదాల్లో తీవ్రమైన నొప్పితోపాటు కండ నల్లబారటం, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. సెక్సు సామర్థ్యాన్ని పదిలపరచుకోవటానికీ, పాదాల్ని పరిరక్షించుకోవటానికి మధుమేహులు నడుము యాంజెనా విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిందే.

**పెయిన్ కిల్లర్లు వద్దు:**

నడుము నొప్పితో బాధపడేవారు.. తరచూ డాక్టర్లను మార్చేస్తుంటారు. దీనితో వారు వాడే నొప్పినివారిణ మాత్రల (పెయిన్ కిల్లర్లు) బ్రాండ్లు కూడా ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి.

# ఆంధ్రప్రదేశ్ విద్యకు రాజధానిగా నిలవాలి

## ప్రభుత్వ సంక్షేమం పేదలకు ఉపయుక్తంగా నిలిచింది

## ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర



విశాఖపట్నం : ఉన్నత విద్యకు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలవాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర అన్నారు. ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న ఏపి ఉన్నత విద్య ప్రణాళిక బోర్డు సమావేశంలో భాగంగా శనివారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో 'విస్తరణ,సమానత్వం, నాణ్యత' అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో పిహెచ్‌డి ప్రవేశాలను సంయుక్త ప్రవేశ పరీక్షతో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధిని అందించే విధంగా మైక్రోసాఫ్ట్‌తో 40కి పైగా కోర్సులను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, అట్టడుగు వర్గాలు విద్యా వ్యవస్థలో భాగంగా మారాయన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు వారిలో పెరుగుతాయన్నారు. దిశ యాప్‌ను విద్యార్థులు సైతం డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ నాణ్యత కలిగిన పట్టభద్రులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్‌లైన్ డిగ్రీ కోర్సులను అందించడం, నాణ్యమైన విద్యను ప్రతీ యువతకు చేరువ చేయడం మన ముందున్న లక్ష్యాలన్నారు. వ్యవస్థను విస్తృతం చేసే సమయంలో నాణ్యతలో రాజీ పడే పరిస్థితి లేదన్నారు. విశ్వవిద్యాలయాలలో బోధన ఖాళీల భర్తీలో నాణ్యత, ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డి.జమున మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జిలకు దిశ యాప్‌పై అవగాహన కల్పించామన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా సమాన అవకాశాలు కల్పించడం అవసరమన్నారు. ఐఐటి కర్నూలు వీసీ ఆచార్య డి.వి.ఎల్.ఎన్ సోమయాజులు మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా పనిచేయాలన్నారు. నియామ ప్రక్రియలో వ్రాత పరీక్ష, సెమినార్, మౌఖిక పరీక్షతో పారదర్శకంగా ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆచార్య ఎన్.జి రంగా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఏ.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో రైతుకు ఉపయుక్తంగా సాంకేతిక ఉపకరణాల తయారీలో విభిన్న విశ్వవిద్యాలయాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య రాజ రెడ్డి మాట్లాడుతూ రీసెర్చ్ ఫండిగ్, రీసెర్చ్ ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య పెంపొందిండం వలన మెరుగైన ర్యాంకులు సాధించడం వీలవుతుందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయాల ఉపకులపతులను సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఐఐఎంవి సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్, ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామ మోహన రావు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏయూ డీన్‌లు ఆచార్య టి.షారోన్ రాజు, కె.రమా సుధ, ఎన్.ఏ.డి పాల్, ఉన్నత విద్యా మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20న విశాఖ శారదా పీఠాధిపతుల రాక



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఈనెల 20వ తేదీన విశాఖ నగరానికి చేరుకోనున్నారు. సుదీర్ఘకాలం తర్వాత విశాఖ నగరానికి తిరిగి వస్తున్న పీఠాధిపతులకు భక్తులు స్వాగతం పలుకుతారు. 20వ తేదీ(సోమవారం) మధ్యాహ్నం 4 గంటలకు పీఠాధిపతులు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. స్వరూపా నందేంద్ర స్వామి చాతుర్మాస్య దీక్ష కోసం మే 15వ తేదీన ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి, వేద విద్యార్థులతో కలిసి విశాఖ నుంచి రిషికేష్ వెళ్ళారు. జూలై 24వ తేదీన ప్రారంభమైన చాతుర్మాస్య దీక్ష ఈనెల 20వ తేదీన ముగుస్తుంది. దీక్షా సమయాన్ని తపోకాలంగా పరిగణించి వేదాంత చింతనతో గడిపారు. రిషికేష్ తో పాటు హరిద్వార్ తదితర హిమాలయ పాద ప్రాంతాల్లో సంచరించారు. నిత్యం భగవద్గీత పారాయణ చేస్తూ జగద్గురు ఆదిశంకరాచార్యులు రచించిన ప్రస్థాన త్రయ భాష్య పాఠాలను వేద విద్యార్థులకు బోధించారు. విశాఖ శ్రీ శారదాపీఠం ప్రచురించదలచిన ఆధ్యాత్మిక గ్రంథాలపై పరిశోధనలు సాగించారు. 129 రోజుల తర్వాత స్వామీజీ తిరిగి విశాఖకు చేరుకుంటున్నారు. అక్టోబరు 7వ తేదీ నుంచి విశాఖ శ్రీ శారదాపీఠం నిర్వహించే శ్రీ శారదా స్వరూప రాజశ్యామల శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొంటారు.

# జనసైనికులకు అండగా పార్టీ - నాదెండ్ల మనోహర్



మధురవాడ : జనసైనిక కుటుంబాలకు పార్టీ అండగా వుండి జనసేన నిరంతరం కాపాడు కుంటుందని నాదెండ్ల మనోహర్ అన్నారు. విశాఖ లోని పలు ప్రాంతాల్లో మృతి చెందిన జనసైనికుల కుటుంబాలను శనివారం పరామర్శించి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు. ముందుగా బోయపాలెం లో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటున్న ముప్పల ఈశ్వరరావు రోడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు, అలాగే మధురవాడ 7 వ వార్డ్ పరిధి దోబీ కాలనిలో నివాసముంటున్న పెంటటాడి త్రినాధ్ ఇళ్ల నిర్మాణ సమయంలో జారిపడి మృతిచెందడంతో ఆ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు, అనంతరం ఎండాడ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంలో సుమారు 100 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాదండ్ల మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సుమారు14 వేల కోట్ల తో రహదారులు అభివృద్ధి చేసామని చెబుతున్నారు, కాని ఎటువంటి అభివృద్ధి లేదని నెల రోజుల్లో పరిష్కరించకపోతె అక్టోబర్ 2 న శ్రమదానం చేస్తం అని హెచ్చరించారు, విశాఖలోని స్టీల్ ప్లాంట్,గంగవరం పోర్టు పై స్థానిక సమస్యల పై త్వరలోనే మావిది విదానాలు తెలియపరుస్తాం అని అన్నారు, రోడ్లు మరమత్తుల కోసం జనసేన ఆంధ్రప్రదేశ్ హాష్ ట్యాగ్ తో మూడు రోజులు సోషల్ మీడియా ద్వారా డిజిటలైజషన్ ద్వారా ప్రభుత్వనికి తెలియపరచామని, జనసైనికుల కు భీమ ద్వారా మృతి చెందిన వారిని అదుకుంటామని. రెండు నెలల్లో లక్షల క్రియా శీలక సభ్యత్వం నమోదు జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కోన తాతారావు, శివశంకర్, పంచకర్ల, సుకన్య, పరుచూరి భాస్కరరావు, అమరావతి నాయుడు, సేకరి శ్రీనివాస్, పోతిన అనురాధా, నానాజీ, సంతోష్ నాయుడు తదితరులు పాల్గున్నారు.

# కె.కె రాజు కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్



సీతమ్మధార : నూతనంగా నియమితులైన రాష్ట్ర ఎస్.ఈ.ఈ.డి. ఏపీ చైర్మన్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్ త్రినాద్ రెడ్డి,శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తింపు ఇస్తుందని అలాగే ఈ పదవిలో చిత్తశుద్ధితో పనిచేసి ఇటు పార్టీకి అటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి,ధర్మేంద్ర రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీదే విజయం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు: ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీదే విజయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణను చంద్రబాబు ఓర్వలేకపోతున్నారన్నారు. 'చంద్రబాబు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరు. ఆయన ఇకనైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని' పెద్దిరెడ్డి హితవు పలికారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు కౌంటింగ్

## కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున







విశాఖపట్నం : ఎం .పి .టి.సి., జెడ్.పి.టి.సి., ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి సంబంధించి అన్ని కౌంటింగ్ హాల్స్ వద్ద ఉదయం 8గంటల కల్లా ప్రారంభించాలని అందుకు తగిన ఏర్పాట్లుతో సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఓట్ల లెక్కింపు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు కౌంటింగ్ ఏజెంట్లకు సంబందిత రిటర్నింగ్ అధికారులు గుర్తింపు కార్డులను ఇచ్చి లోపలకు పంపించాలన్నారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా సామాజిక దూరం పాటిస్తూ సీటింగ్ ఏర్పాట్లను చేయాలన్నారు. 19వ తేది ఆదివారం ఓట్ల లెక్కింపు పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ అనకాపల్లి, మునగపాక, అచ్చుతాపురం మండలాలలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ అధికారులు, సిబ్బందితో కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పగడ్బందిగా చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్తు , గాలి, వెలుతురు ఉండాలని శానిటేషన్, నిరంతర నీటి సౌకర్యం, తదితర మౌళిక వసతులతో సిద్దంగా ఉండాలన్నారు. అచ్చుతాపురం జెడ్.పి.హెచ్ స్కూల్ లో చదువుతున్న విద్యార్ధులతో కలెక్టర్ మాట్లాడారు. వారితో కలిసి మధ్యాహ్నం బోజనం చేసారు. మెనూ సక్రమంగా అమలు చేస్తున్నదీ లేనిదీ అక్కడి విద్యార్ధులతోను, టీచర్లతోను అడిగి తెలుసుకున్నారు. విద్యార్దులు తమ పాఠశాలలో ఆట స్థలం పాడైపోయిందని, బాగు చేయించాలని కోరగా అందుకు కలెక్టర్ స్పందిస్తూ నాడు -నేడు పనులలో భాగంగా గ్రౌండుకు మరమ్మత్తులను చేయించాలని ప్రధానోపద్యాయులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో అనకాపల్లి ఆర్.డి.ఓ., సీతారామరావు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,ఇతర అధికారులు హాజరైయారు.

# నూతన సంస్కరణలను కఠినంగా అమలు చేయాలి

## - స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి శేషగిరి బాబుతో డిప్యూటి సీఎం ధర్మాన కృష్ణదాస్





నరసన్నపేట : స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో నూతనంగా తీసుకొచ్చిన సంస్కరణలను కఠినంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శాఖాపరమైన సమీక్షల కోసం శ్రీకాకుళం జిల్లాలో పర్యటనకు వచ్చిన స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజి) మిరియాల వెంకట శేషగిరి బాబు, డిప్యూటీ సీఎం, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ను వారి నివాసంలో శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేషగిరి బాబుతో మొక్కను నాటించారు. అనంతరం జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నకిలీ చలానాల కేసుల తాజా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యాలయాలను తనిఖీ చేసి భవిష్యత్తులో పొరపాట్లకు అవకాశం లేని విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. శ్రీకాకుళం జిల్లాతో పర్యటనను ప్రారంభించడం సంతోషకరమని చెప్పారు. నకిలీ చలానాల రికవరీ వేగిరం చేయాలని, దర్యాప్తును సత్వరమే పూర్తి చేసి నివేదిక అందజేయాలని కోరారు. శనివారం నుంచి పలు సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఐజి సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ అర్.సత్య నారాయణ, నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్ బీఎస్ఎన్.రమణారావు, సిబ్బంది బాలన్న తదితరులు ఉన్నారు.

# విశాఖలో 29 మంది కౌంటింగ్ ఏజెంట్లకు కరోనా

విశాఖపట్నం : విశాఖ జిల్లాలో మరోసారి కరోనా కలకలం రేపింది. ఆదివారం జరగనున్న ప్రాదేశిక ఓట్ల లెక్కింపులో పాల్గొననున్న కౌంటింగ్ ఏజెంట్లు కరోనా బారిన పడ్డారు. 90 మంది కౌంటింగ్ ఏజెంట్లకు శనివారం కరోనా పరీక్షలు నిర్వహించగా 29 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.

కరోనా వచ్చిన వారిని వెంటనే ఐసొలేట్ చేయాలని విశాఖ జేసీ ఆదేశించారు. రెండు డోసుల టీకా తీసుకున్న వారినే కౌంటింగ్ ఏజెంట్లుగా తీసుకుంటామని వెల్లడించారు. ర్యాపిడ్ టెస్టులో నెగిటివ్ వచ్చిన వారిని మాత్రమే కౌంటింగ్ ఏంజెట్లుగా అనుమతిస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రేపు ఉదయం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈనేపథ్యంలో కౌంటింగ్ ఏజెంట్లకు కొవిడ్ టెస్టులు చేయడంతో కరోనా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గత 24 గంటల్లో 55,525 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా 1,174 మందికి పాజివ్‌గా తేలింది. కరోనాతో నిన్న గుంటూరు జిల్లాలో ముగ్గురు, చిత్తూరులో ఇద్దరు, కడప, కృష్ణా, ప్రకాశం, విశాఖపట్నంలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com